www.epaper.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

ఆదివారం 21 డిసెంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 168 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## 2026లో 12 కోట్ల మంది ప్రయాణిస్తారు

త్వరలో కార్యకలాపాలు ప్రారంభిం చనున్న నవీ ముంబయి విమానాశ్ర యం సహా తమ ఎనిమిది విమానా శ్రయాల్లో వచ్చే ఏడాది 12 కోట్ల మంది ప్రయాణిస్తారని అదానీ ఎయిర్‌పోర్ట్స్ అంచనా వేస్తోంది. నవీ ముంబయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ డిసెంబరు 25న ప్రారంభం కానున్న నేపథ్యంలో అదానీ ఎయిర్‌పోర్ట్ హెూల్డింగ్స్ (ఏఏహెచ్ఎల్) డైరెక్టర్ జీత్ అదానీ పీటీఐతో మాట్లాడారు. విదేశాల్లో ఆస్తుల కొనుగోళ్లను పరిశీలిం చాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా అన్నారు. దేశీయ మార్కెట్‌పైనే ప్రస్తుతం దృష్టి సారించినట్లు వివరించారు. 'గతేడాది 8-9 కోట్ల మంది ప్రయాణికులు ఏడు విమానాశ్రయాల నుంచి తమ గమ్యస్థానాలకు చేర్చాయి. ఈ ఏడాది 10 కోట్లకు చేరొచ్చు.



## టీఎంసీ సంరక్షణలో చొరబాటుదారులు

- విరుచుకుపడిన మోదీ..
- పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ 'మహా జంగిల్ రాజ్'కు బీజేపీ చరమగీతం పాడుతుంది
- అవినీతి, ఆశ్రితపక్షపాతం, బుజ్జగింపు రాజకీయాలు రాష్ట్రాన్ని ఏలుతున్నాయి
- చొరబాటుదారులను కాపాడుకునేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది
- పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ 'మహా జంగిల్ రాజ్'కు బీజేపీ చరమగీతం పాడుతుంది



## ఉపాధి హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం నీరుగారుస్తోంది

- కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ
- దేశంలో కోట్లాదిమంది రైతులు, కార్మికులు, భూమిలేని వారి ప్రయోజనాలపై కేంద్ర ప్రభుత్వం దాడి చేసింది
- అదో విప్లవాత్మకమైన అడుగు అని.. అత్యంత పేదలు, అణగారినవారి జీవితాలకు ఆ పథకం ఉపాధి మార్గంగా నిలిచింది

## ఎమ్మెల్యేలకు రేవంత్ క్లాస్



### పంచాయతీ ఎన్నికల ఎఫెక్ట్..
### 18 మంది ఎమ్మెల్యేలపై రేవంత్ రెడ్డి అసహనం

- రెబల్స్‌తో సమన్వయం చేయలేకపోయారంటూ ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి ఆగ్రహం
- బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడంపై అసహనం
- ఇప్పటికైనా తీరు మార్చుకుని పార్టీ నిబంధనలకు లోబడి పని చేయాలన్న అధిష్ఠానం
- రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడం ద్వారా పార్టీకి తీరని నష్టం చేశారు

హైదరాబాద్‌ల

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల సమరం ముగిసింది. ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో నిలిచిన అభ్యర్థులు దాదాపు విజయం సాధించారు. అయితే, పంచాయతీ ఎన్నికలపై తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ సమీక్ష చేపట్టారు. ఈ క్రమంలో పలు జిల్లాల నేతలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చినట్టు సమాచారం. వివరాల ప్రకారం.. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల విషయమై సీఎం రేవంత్ సహా నేతలు సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వరంగల్, పాలమూరు, నల్గొండ జిల్లాల ఎమ్మెల్యేలకు పీసీసీ క్లాస్ - మిగతా3లో

## ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తారు

- పబ్లిక్ మీటింగ్‌లపై రేపు నిర్ణయం..
- కేటీఆర్ కీలక ప్రకటన
- స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ మెంబర్ షిప్ మొదలవుతుంది
- రేవంత్ రెడ్డి సర్కార్‌కు హనీమూన్ ముగిసింది
- కాంగ్రెస్ పార్టీ ఆఫీసులోనే ప్రెస్‌మీట్ పెట్టి బీఆర్ఎస్‌లోనే ఉన్నామనడం పెద్ద కామెడీ
- వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నేను ఫెయిల్ కాలేదు
- తాను వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాకనే 32 జిల్లా పరిషత్, 136 మున్సిపాలిటీలను గెలిచాం



హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. రేవంత్ రెడ్డి ఎవరితో ఫుట్‌బాల్ ఆడుకుంటాడో నాకు తెలియదు.. నేను మాత్రం రేవంత్ రెడ్డిని ఫుట్‌బాల్ ఆడుకుంటానని అన్నారు. రేవంత్ ఇంట్లో ఉన్న మహిళలు, పిల్లలు, మనువడి గురించి మాట్లాడనని తెలిపారు. రేవంత్ రెడ్డి మాదిరి కుటుంబసభ్యుల విషయంలో చిల్లర రాజకీయాలు - మిగతా3లో

## వారణాసి రోప్‌వే పనులపై స్విస్ రాయబారి ప్రశంసలు

- వారణాసి రోప్‌వే ప్రాజెక్టును పరిశీలించిన స్విస్ రాయబారి
- డిసెంబర్ 31 నాటికి 5 స్టేషన్ల నిర్మాణం పూర్తి చేయాలని యూపీ సర్కార్ ఆదేశం
- దేశంలోనే మొట్టమొదటి ప్రజా రవాణా రోప్‌వేగా గుర్తింపు
- 45 నిమిషాల ప్రయాణం ఇక కేవలం 15 నిమిషాలకు తగ్గింపు
- స్విస్ టెక్నాలజీతో రూ.815 కోట్లకు పైగా వ్యయంతో నిర్మాణం
- ఈ రోప్ వే ప్రాజెక్టు నిర్మాణం జరుపుతున్న తెలుగు సంస్థ విశ్వ సముద్ర ఇంజినీరింగ్

## రిపోర్ట్ ఇవ్వాల్సిందే

- తెలంగాణ వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయాలు
- మెడికల్ కాలేజీల పనితీరుపై ఎంసీఎంసీ కమిటీలు ఇకపై ప్రతి నెలా నివేదికలు ఇవ్వాల్సిందే
- గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చే విద్యార్థులకు భాషాపరమైన ఇబ్బందులు లేకుండా 'స్పోకెన్ ఇంగ్లీష్'లో శిక్షణ ఇవ్వనున్నారు
- ఎంబీబీఎస్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ క్లాసులు.. ప్రత్యేక టీచర్ల నియామకానికి మంత్రి ఆదేశాలు



హైదరాబాద్

వైద్య, విద్య ప్రమాణాల పెంపు, పరిశోధనలకు పెద్దపీట వేస్తూ వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్యను పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. మెడికల్ కాలేజీల పనితీరుపై ఎంసీఎంసీ కమిటీలు ఇకపై ప్రతి నెలా నివేదికలు ఇవ్వాల్సిందేనని మంత్రి స్పష్టం చేశారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చే విద్యార్థులకు భాషాపరమైన ఇబ్బందులు లేకుండా 'స్పోకెన్ ఇంగ్లీష్'లో శిక్షణ ఇవ్వనున్నారు. ఎంబీబీఎస్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ క్లాసులు.. ప్రత్యేక టీచర్ల నియామకానికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేట్ కాలేజీల్లో కన్వీనర్ కోటా విద్యార్థుల నుంచి హాస్టల్, మెస్ పేరుతో అదనపు - మిగతా3లో





## ఈ విధమైన అధికారం ఏ ఒక్క దేశానికీ పరిమితం కాదు... దీనిని ఆ దేశాలు గుర్తించాలి

- శక్తిమంత దేశమైనా సరే తన ఇష్టాలను ఇతరులపై రుద్దవద్దన్న జైశంకర్
- ప్రపంచీకరణ, మన ఆలోచన, పని విధానాల్లో ఎన్నో మార్పులు తీసుకు వచ్చిందన్న కేంద్రమంత్రి
- పుణేలో సింబయోసిస్ ఇంటర్నేషనల్‌లో జరిగిన స్నాతకోత్సవంలో ప్రసంగం

## త్వరలో మావోయిస్టు రహిత రాష్ట్రంగా తెలంగాణ



- మావోయిస్టు ఉద్యమం బలహీనపడుతూ.. త్వరలో పూర్తిగా అంతమవుతుందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి.
- ప్రస్తుతం మావోయిస్టుల్లో తెలంగాణకు చెందినవారు 54 మంది మాత్రమే ఉన్నారు
- పోలీసు రికార్డుల ప్రకారం కేవలం 21 మంది మాత్రమే యాక్టివ్‌గా ఉన్నారు

హైదరాబాద్

తెలంగాణలో మావోయిస్టు ఉద్యమం బలహీనపడుతూ.. త్వరలో పూర్తిగా అంతమవుతుందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. 2025లో ఇప్పటివరకు 509 మంది మావోయిస్టు కేడర్లు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో 2 సెంట్రల్ కమిటీ సభ్యులు, 11 రాష్ట్ర కమిటీ సభ్యులు ఉన్నారు. తాజాగా డిసెంబర్ 19న 41 మంది మావోయిస్టులు (వీరిలో ఎక్కువమంది ఛత్తీస్‌గఢ్ నుంచి) డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో ఆయుధాలతో సహా లొంగిపోయారు. ప్రస్తుతం మావోయిస్టుల్లో తెలంగాణకు చెందినవారు 54 మంది మాత్రమే ఉన్నారు. పోలీసు రికార్డుల ప్రకారం కేవలం 21 మంది మాత్రమే యాక్టివ్‌గా ఉన్నారు. వీరిలో ఐదుగురు సెంట్రల్ కమిటీ, 8 మంది - మిగతా3లో



## సరైన సమయంలో నన్ను, సిద్ధరామయ్యను పిలుస్తామన్నారు

- కర్ణాటక ముఖ్యమంత్రి పదవిపై మళ్లీ రాజుకున్న వివాదం
- ఈ విషయం అధిష్ఠానం చేతుల్లో ఉందన్న డీకే శివకుమార్
- అధికారిక పనుల నిమిత్తం మంగళవారం ఢిల్లీకి వెళ్లనున్న డీకేశ్

## పంచాయతీల్లో ఆర్థిక కష్టాలు

- తర్జనభర్జన పడుతున్న కొత్త సర్పంచులు
- ఆదిలాబాద్ జిల్లాలోని పంచాయతీల ఖజానా ఖాళీ
- రూ.11 కోట్ల మేర బిల్లులు పెండింగ్
- కొత్త సర్పంచులకు ఎదురవనున్న అసలు పరీక్ష
- కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘ నిధులతో ప్రధాన ఆదాయం



హైదరాబాద్

తెలంగాణలో ఎన్నిక అయిన పంచాయతీ పాలకవర్గం ఈ నెల 22న కొలువుదీరనుంది. కొన్ని జిల్లాల్లోని పంచాయతీల ఖజానా ఖాళీగా ఉండటంతో కొత్త సర్పంచులు తర్జనభర్జన పడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో అభివృద్ధిపై నూతన పాలకులపైనే ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. ఐతే పంచాయతీల ఖజానా లేకపోవడంతో పనులు ఎలా చేయాలనే ఆందోళన కొత్త సర్పంచుల్లో నెలకొంది. ఇప్పటికే గత సర్పంచులు చేసిన పనులకు సంబంధించి రూ.11 కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘ నిధులతో పాటు ఉపాధి హామీ పథకం, సాధారణ, పన్నుల వసూలు తదితర నిధులే ప్రధాన ఆదాయం. ఉద్యోగుల - మిగతా3లో

# టీఎంసీ సంరక్షణలో చొరబాటుదారులు

**కోల్‌కతా:** తృణమూల్ కాంగ్రెస్ సారథ్యంలోని పశ్చిమబెంగాల్ ప్రభుత్వంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చొరబాటుదారులను కాపాడుకునేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని, బెంగాల్‌లో చొరబాటుదారులకు టీఎంసీ ప్రాపకం లభిస్తోందని విమర్శించారు. తహెర్‌పూర్‌లో శనివారంనాడు జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఫోనులో ప్రధాని మాట్లాడుతూ, పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ 'మహా జంగిల్ రాజ్'కు బీజేపీ చరమగీతం పాడుతుందని చెప్పారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం, బుజ్జగింపు రాజకీయాలు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని ఆరోపించారు. 'వాళ్లు బీజేపీని ఎంత గట్టిగానైనా వ్యతిరేకించనీయండి. కానీ పశ్చిమబెంగాల్ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నారో నాకయితే అర్థం కావడం లేదు. మీరు మోదీని వ్యతిరేకించండి, కానీ ప్రజల సంతోషాన్ని అడ్డుకోకండి. ప్రజల హక్కులను కాలరాయకండి. వారి కలలను చెల్లాచెదురు చేసే పాపానికి ఒడికట్టకండి. బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వమని పశ్చిమబెంగాల్ ప్రజలకు ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాను' అని మోదీ విజ్ఞప్తి చేశారు. కాగా, వాతావరణ ప్రతికూలత కారణంగా మోదీ హెలికాప్టర్ తహెర్‌పూర్‌లో దిగలేకపోయింది. దీంతో ఆయన కోల్‌కతా విమానాశ్రయానికి తిరిగి వెళ్లిపోయారు.



### అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన

పశ్చిమబెంగాల్‌లోని నదియా జిల్లా రణఘాట్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. వీటిలో రూ.3,200 కోట్లతో నిర్మించనున్న రెండు జాతీయ రహదారి ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు కోల్‌కతాను సిలిగురితో అనుసంధానిస్తూ సుమారు రెండు గంటల ప్రయాణ సమయం ఆదా చేస్తాయని పీఎంఓ తెలిపింది. ఈ ప్రాజెక్టులతో ఆర్థిక కార్యకలాపాలు విస్తృతం కావడంతో పాటు పర్యాటకం కూడా పెరుగుతుందని పేర్కొంది.

### బిహార్ ఎన్నికల ఫలితాలు బంగాల్‌లో విజయానికి ద్వారాలు తెరిచాయ్

బిహార్ ఎన్నికల ఫలితాలు బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం కోసం కొత్త ద్వారాలు తెరిచాయని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో మార్పుకు సంకేతమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు నదియా జిల్లా తహెర్‌పుర్‌లో నిర్వహించిన బీజేపీ నిర్వహించిన ర్యాలీలో ఫోన్ ద్వారా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతికూల వాతావరణం వల్ల ర్యాలీకి హాజరుకాలేకపోయినందుకు క్షమాపణలు తెలిపారు. ప్రసంగంలో ప్రధాని మోదీ బంగాల్ అభివృద్ధిపై ప్రత్యేకంగా మాట్లాడారు. రాష్ట్రంలోని దూర ప్రాంతాలు ఇప్పటికీ వెనుకబాటుతో బాధపడుతున్నాయని పేర్కొన్నారు. ఆ ప్రాంతాలకు ఆధునిక కనెక్టివిటీ అందించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రహదారులు, రైల్వేలు, డిజిటల్ మౌలిక వసతుల ద్వారా బంగాల్‌ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు బీజేపీ కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా టీఎంసీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. టీఎంసీ తనను, బీజేపీని ఎంతగా వ్యతిరేకించినా, బంగాల్ అభివృద్ధిని మాత్రం ఆపకూడదని వ్యాఖ్యానించారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర పురోగతిని అడ్డుకోవడం ప్రజలకు నష్టం కలిగించడమేనని అన్నారు. రాష్ట్రంలో అక్రమ చొరబాటుదారులు టీఎంసీ పరిరక్షణలోనే ఉన్నారని ఆరోపించారు. వారిని గుర్తించే ప్రక్రియకు సంబంధించిన ఎస్ఐఆర్‌ను టీఎంసీ వ్యతిరేకిస్తోందని, చొరబాటుదారులు బయటపడకుండా కాపాడేందుకే ఇలా చేస్తోందని విమర్శించారు.

రాష్ట్రంలో నిజమైన అభివృద్ధి కావాలంటే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అవసరమని ప్రధాని స్పష్టం చేశారు. కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేస్తేనే వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్రంలో బీజేపీకి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. టీఎంసీ పాలనను మహా జంగిల్‌రాజ్‌గా అభివర్ణించిన ప్రధాని, రాష్ట్రంలో అవినీతి, బంధుప్రీతి, తృప్తిపరిచే రాజకీయాలే నడుస్తున్నాయని ఆరోపించారు. ఈ పరిస్థితికి ముగింపు పలకాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ ర్యాలీలో ప్రధాని మోదీ భారత జాతీయ గీత రచయిత రిషి బంకిమ్ చంద్ర ఛటర్జీని స్మరించుకున్నారు. వందే మాతరం గీతాన్ని రచించిన బంకిం చంద్ర ఛటర్జీ సేవలను గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా ఈ జాతీయ గీతం 150వ వార్షికోత్సవ వేడుకలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే త్రిపుర ఉదాహరణను ప్రస్తావించిన ప్రధాని, మూడు దశాబ్దాల వామపక్ష పాలన ఆ రాష్ట్రాన్ని వెనక్కి నెట్టిందని అన్నారు. బీజేపీ పాలనలోకి వచ్చిన తర్వాత త్రిపుర వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. అదే విధంగా బంగాల్ కూడా అభివృద్ధి బాట పట్టాలంటే బీజేపీకి అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు.

### వెనక్కి మళ్లిన మోదీ హెలికాప్టర్

నిజానికి, తహెర్‌పుర్ ర్యాలీలో పాల్గొనాల్సింది. కానీ ప్రతికూల వాతావరణం కారణంగా మోదీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ వెనక్కి మళ్లాల్సి వచ్చింది. తహెర్‌పుర్ హెలిప్యాడ్ వద్ద అది దిగాల్సిఉండగా, దృశ్య గోచరత సరిగా లేక ల్యాండింగ్‌కు అంతరాయం ఏర్పడింది. ఉత్తర భారతాన్ని పొగమంచు కప్పేయడంతో ఈ పరిస్థితి తలెత్తిందని అధికారులు వెల్లడించారు. అసలేం జరిగిందంటే? బంగాల్ పర్యటనలో భాగంగా శనివారం ఉదయం ప్రధాని మోదీ, కోల్‌కతా ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో తహెర్‌పుర్‌కు బయల్దేరారు. అయితే పొగమంచు కారణంగా హెలిప్యాడ్‌పై ల్యాండింగ్‌కు వీలు కాలేదు. దాంతో పైలట్ ల్యాండింగ్‌కు కొద్దిసేపు ప్రయత్నించి విఫలమవడంతో హెలికాప్టర్ తిరిగి కోల్‌కతా ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంది. వాతావరణ పరిస్థితి అనుకూలించేవరకు ప్రధాని అక్కడే వేచి చూశారని సదరు అధికారులు వెల్లడించారు. ఒకవేళ రోడ్డు మార్గంలో మోదీ అక్కడికి వెళ్తే, ఇతర షెడ్యూళ్లకు అంతరాయం కలగనుంది. దాంతో విమానాశ్రయంలోని వీఐపీ లాంజ్ నుంచే ఆయన వర్చువల్‌గా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. బంగాల్ తర్వాత ఆయన అసోం వెళ్లనున్నారు. అక్కడ రెండు రోజుల పాటు పర్యటించనున్నారు.

# ఈ విధమైన అధికారం ఏ ఒక్క దేశానికీ పరిమితం కాదు... దీనిని ఆ దేశాలు గుర్తించాలి

అధికారం ఏ ఒక్క దేశానికీ పరిమితం కాదని, ఈ విషయాన్ని శక్తిమంతమైన దేశాలు గుర్తించాలని విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. శక్తిమంతమైన దేశమైనా సరే తన ఇష్టాలను ఇతరులపై రుద్దడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. మహారాష్ట్రలోని పుణేలో సింబయోసిస్ ఇంటర్నేషనల్‌లో జరిగిన స్నాతకోత్సవంలో ఆయన ప్రసంగించారు. ప్రపంచీకరణ మన ఆలోచన విధానంలో, పని విధానంలో ఎన్నో మార్పులు తీసుకువచ్చిందని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ వ్యవస్థల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని, అనేక అధికార కేంద్రాలు ఉద్భవించాయని మంత్రి పేర్కొన్నారు. అధికారం అనే పదానికి ఎన్నో అర్థాలు ఉంటాయని వ్యాఖ్యానించారు. వాణిజ్యం, మిలిటరీ, ఇంధనం, సాంకేతికత, ప్రతిభ ఆధారంగా ఇవి మారుతుంటాయని అన్నారు. ఈ విధమైన అధికారం ఏ ఒక్క దేశానికీ పరిమితం కాదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ప్రపంచాధిపత్యం కలిగిన దేశాలు గుర్తించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ప్రపంచ దేశాల మధ్య సహజమైన పోటీ ఉంటుందని వ్యాఖ్యానించారు. భారత్ వంటి పెద్ద ఆర్థిక వ్యవస్థలు తయారీ రంగంలో దూసుకెళ్లాల్సిన అవశ్యకతను ఆయన గుర్తు చేశారు.




# వారణాసి రోప్‌వే పనులపై స్విస్ రాయబారి ప్రశంసలు

కాశీ విశ్వనాథుడి క్షేత్రం వారణాసిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న అర్బన్ రోప్‌వే ప్రాజెక్ట్ అంతర్జాతీయ దృష్టిని ఆకర్షిస్తోంది. తాజాగా స్విట్జర్లాండ్ రాయబారి మాయా టిస్సాఫీ శనివారం ఈ ప్రాజెక్టు పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. మరోవైపు, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును మరింత వేగవంతం చేసేందుకు కీలక ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ 31 నాటికి మొత్తం 5 స్టేషన్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులను హైదరాబాద్‌కు చెందిన విశ్వ సముద్ర ఇంజినీరింగ్ సంస్థ, స్విస్ కంపెనీ బార్తోలెట్ సంయుక్తంగా చేపడుతున్నాయి. భారతదేశంలోనే మొట్టమొదటి ప్రజా రవాణా రోప్‌వే వ్యవస్థగా ఇది చరిత్ర సృష్టించనుంది. మొత్తం 3.8 కిలోమీటర్ల పొడవున నిర్మిస్తున్న ఈ రోప్‌వే, వారణాసి కంటోన్‌మెంట్ రైల్వే స్టేషన్ నుంచి గోదౌలియా చౌక్ వరకు ప్రయాణికులను చేరవేస్తుంది. ఈ మార్గంలో కాశీ విద్యాపీఠ్ (భారత్ మాతా మందిర్), రథ్ యాత్రా, గిర్జా ఘర్ వద్ద మరో మూడు ఇంటర్మీడియట్ స్టేషన్లు ఉంటాయి. మొత్తం 5 స్టేషన్లు, 29 టవర్ల నిర్మాణం దాదాపు పూర్తికావచ్చింది. స్విస్ రాయబారి మాయా టిస్సాఫీ తన పర్యటనలో భాగంగా క్యాంట్, రథయాత్ర, కాశీ విద్యాపీఠ్ స్టేషన్లను సందర్శించి పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమెతో పాటు నేషనల్ హైవే లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ (చీఎ్నూమీూ) అధికారులు, రోప్‌వే నిర్మాణంలో సాంకేతిక భాగస్వామిగా ఉన్న స్విస్ సంస్థ బార్తోలెట్ నిపుణులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఈ ప్రాజెక్టు వారణాసి వచ్చే పర్యాటకులకు, స్థానిక ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా, భద్రతకు పెద్దపీట వేస్తూ రోప్‌వేను నిర్మించడం అభినందనీయం" అని కొనియాడారు.



కాశీ నగరంలోని ఇరుకైన వీధులు, తీవ్రమైన ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. సాధారణంగా రోడ్డు మార్గంలో కంటోన్‌మెంట్ నుంచి గోదౌలియా చౌక్‌కు చేరుకోవడానికి 45 నుంచి 50 నిమిషాల సమయం పడుతుం ది. కానీ ఈ రోప్‌వే ద్వారా ఆ ప్రయాణ సమయం కేవలం 15 నిమిషాలకు తగ్గిపోనుంది. ఇది స్థానికులకే కాకుండా, కాశీకి వచ్చే లక్షలాది మంది భక్తులకు, పర్యాటకులకు ఎంతో ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాకుండా, పర్యాటక రంగం అభివృద్ధి చెందడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2023 మార్చి 24న ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.815.58 కోట్ల అంచనా వ్యయంతో దీన్ని నిర్మిస్తున్నారు. ఇందులో 25 సంవత్సరాల పాటు నిర్వహణ, మరమ్మతుల ఖర్చులు కూడా కలిసి ఉన్నాయి. అత్యాధునిక యూరోపియన్ భద్రతా ప్రమాణాలతో, సెన్సర్లు, ఆటోమేటిక్ వ్యవస్థ, ఎమర్జెన్సీ బ్యాకప్ వంటి సదుపాయాలతో దీన్ని తీర్చిదిద్దుతున్నారు.

# యూపీలో హైవే బ్రిడ్జికి వేలాడుతూ యువకుడి ప్రమాదకర స్టంట్

ఉత్తరప్రదేశ్‌లోని ఢిల్లీ-లక్నో జాతీయ రహదారిపై హాపూర్ ప్రాంతంలో ఓ వ్యక్తి ప్రాణాలకు ముప్పు కలిగించే విన్యాసం చేస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ముదురు రంగు ప్యాంటు, నల్లటి చొక్కా ధరించిన వ్యక్తి రద్దీగా ఉండే హైవే మీదుగా వెళ్ళలే రైల్వే వంతెనపై పులప్స్ చేస్తూ విన్యాసాలు చేశాడు. కింద జాతీయ రహదారిపై వాహనాలు వేగంగా వెళుతుండగా, పైన ఉన్న రైల్వే వంతెనకు వేలాడుతూ కనిపించాడు. ఈ వీడియో ఉత్తరప్రదేశ్‌లోని పిల్ఖువా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆ యువకుడి చర్యను నెటిజన్లు తప్పుబడుతున్నారు. ఇలాంటి ప్రమాదకర విన్యాసాలు చేసే వారి వల్ల వారితో పాటు పక్కవారి ప్రాణాలకు కూడా ముప్పని హెచ్చరిస్తున్నారు. ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం బాగ్‌పట్ సమీపంలోని జాతీయ రహదారి-9పై వేగంగా వెళుతున్న ఎస్‌యూవీపై ప్రమాదకరమైన విన్యాసం చేసినందుకు ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. అతను రెండు తలుపులు తెరిచి స్కార్పియో నడుపుతున్నట్లు వీడియోలో స్పష్టంగా కనిపించింది. ఆ తర్వాత స్టీరింగ్ వీల్‌ను వదిలి బానెట్ మీద నిలబడ్డాడు. పక్కనే మరో వాహనంలో వెళుతున్న వారు ఈ వీడియోను తీయడంతో వెలుగులోకి వచ్చింది.



## ఉపాధి హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం నీరుగారుస్తోంది



మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చడంపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఈ పథకాన్ని నీరుగార్చేందుకు మోదీ ప్రభుత్వం దశాబ్దకాలంగా అనేక ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. ఇటీవల ఈ చట్టంలో ఏకపక్షంగా మార్పులు చేయడంతోపాటు దేశంలో కోట్లాదిమంది రైతులు, కార్మికులు, భూమిలేని వారి ప్రయోజనాలపై కేంద్ర ప్రభుత్వం దాడి చేసిందని మండిపడ్డారు. ఈ మేరకు సోనియా గాంధీ ఓ వీడియో మెసేజ్ రిలీజ్ చేశారు. సరిగ్గా 20 ఏళ్ల క్రితం మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకాన్ని పార్లమెంటు ఏకాభిప్రాయంతో ఆమోదించిన విషయాన్ని సోనియా గాంధీ గుర్తుచేశారు. అదో విప్లవాత్మకమైన అడుగు అని.. అత్యంత పేదలు, అణగారినవారి జీవితాలకు ఆ పథకం ఉపాధి మార్గంగా నిలిచిందన్నారు. వలసలు ఆగిపోవడమే కాకుండా, ఉపాధికి హామీ దక్కిందన్నారు. మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు అనుగుణంగా తీసుకొచ్చిన ఆ పథకాన్ని మోదీ ప్రభుత్వం అణచివేసిందని ఆరోపించారు. గడిచిన 11 ఏళ్లుగా గ్రామీణ పేదల ప్రయోజనాలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం.. మహాత్ముడి పేరును తొలగించడమేగాక పథకం స్వరూపాన్నే మార్చిందని సోనియాగాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎలాంటి చర్చ లేకుండా, ఎవరినీ సంప్రదించకుండా, విపక్షాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా చట్టాన్ని మార్చివేయడం దారుణమని అన్నారు. దీనికి వ్యతిరేకంగా పోరాడేందుకు లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

## ఎయిర్‌పోర్టు పనులకు ముందడుగు



కేరళ, ఎరుమేలిలో కేంద్రం నిర్మించబోయే శబరిమల గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు పనులలో ముందడుగు పడింది. విమానాశ్రయ నిర్మాణానికి భూసేకరణ, పరిహార అంచనా తదితర పనులను సంబంధిత రెవెన్యూశాఖ ప్రారంభించింది. రెవిన్యూ అధికారులు స్థలసేకరణ, భవనాలు, చెట్లు తదితర పరిహారానికి సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. ఏటా అయ్యప్పస్వామిని దర్శించుకోవడానికి దేశవ్యాప్తంగా భక్తులు పెద్దఎత్తున కేరళకు వస్తుంటారు. అయితే భక్తుల సౌకర్యం దృష్ట్యా స్వామివారి దర్శనానికి భక్తులకు దగ్గరగా ఉండే విధంగా ఎరుమలిలో ఎయిర్‌ఫోర్టు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. తాజాగా అధికారులు దానికి సంబంధించి స్థల సేకరణ పనులను ప్రారంభించారు. ప్రస్తుతం చెరువల్లి ఎస్టేట్లో భూమిసేకరణలో భాగంగా చెట్లు, భవనాల విలువని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రాంతంలో మెత్తం 916.27 హెక్టార్లు భూమి సేకరించనున్నట్లు అధికారులు తెలిపారు. అందులో 121.876 హెక్టార్లు స్థలంలో భవనాలు, నిర్మాణాలు ఉన్నాయని గుర్తించారు. వాటి విలువ సేకరించిన అనంతరం పరిహారం నిర్ణయించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కేరళలో కేంద్రం ప్రతిపాదించిన శబరిమల గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 2025 జూలైలో ఆమోదం తెలిపింది. దీని అంచనా వ్యయం రూ.7,047 కోట్లు కాగా నిర్మాణం కోసం ఎరుమెలి,చెరువల్లి ఎస్టేట్‌లలో 2,570 ఎకరాల భూమి అవసరం కానుంది. ఈ మేరకు అధికారులు భూమి సేకరణ పనులు ప్రారంభించారు.

## సరైన సమయంలో నన్ను, సిద్ధరామయ్యను పిలుస్తామన్నారు



కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవికి సంబంధించిన నాయకత్వ పోరు మరోసారి బహిర్గతమైంది. సరైన సమయంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను, తనను ఢిల్లీకి పిలుస్తామని పార్టీ అధిష్ఠానం తెలిపిందని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ శనివారం వెల్లడించారు. ఈ పరిణామంతో సీఎం మార్పుపై జరుగుతున్న చర్చకు మరింత బలం చేకూరినట్లయింది. బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ, అసెంబ్లీ సమావేశాల తర్వాత అధిష్ఠానంతో సమావేశం ఉంటుందా అని అడిగిన ప్రశ్నకు శివకుమార్ స్పందించారు. "ఎప్పుడు ఢిల్లీ వెళ్లాలో మా ఇద్దరికీ హైకమాండ్ ఫోన్‌లో తెలియజేసింది. పిలుపు వచ్చినప్పుడు మేమిద్దరం కలిసి వెళతాం. ఆ విషయాన్ని మీడియాకు చెప్పకుండా దొంగచాటుగా వెళ్లాల్సిన అవసరం లేదు" అని ఆయన అన్నారు. అయితే, మంగళవారం తాను అధికారిక పనుల మీద ఢిల్లీ వెళుతున్నానని శివకుమార్ తెలిపారు. నదుల అనుసంధానంపై కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొంటానని చెప్పారు. ఈ సందర్భంగా మహదాయి, కృష్ణా జలాలు, మేకెదాటు, అప్పర్ భద్ర ప్రాజెక్టులకు సంబంధించిన సమస్యలను కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళతానని, అవసరమైతే ప్రధానిని కూడా కలుస్తానని వివరించారు. ఐదేళ్ల పాటు తానే సీఎంగా కొనసాగుతానని, అధికార పంపకాల ఒప్పందం ఏదీ లేదని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శుక్రవారం అసెంబ్లీలో ప్రకటించిన నేపథ్యంలో డీకే శివకుమార్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అయితే, "ముఖ్యమంత్రి, నేను, హైకమాండ్ ఒక ఒప్పందానికి కట్టుబడి ఉన్నాం" అని శివకుమార్ స్పష్టం చేశారు. దీంతో కర్ణాటక సీఎం కుర్చీ వివాదం ఇప్పుడు అధిష్ఠానం చేతుల్లోకి వెళ్లినట్లయింది.

సామాన్యుడి అస్త్రం
జనరల్
ఆదివారం 21 డిసెంబర్ 2025


# ఎమ్మెల్యేలకు రేవంత్ క్లాస్

-మొదటిపేజీ తరువాయి

ఇచ్చినట్టు తెలిసింది. 18 మంది ఎమ్మెల్యేల పనితీరుపై అసహనం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఎన్నికల సందర్భంగా రెబల్స్‌ను బుజ్జగించకపోవడం.. సొంత బంధువులకు టికెట్ ఇచ్చి పార్టీకి నష్టం చేశారంటూ సీరియస్ అయినట్టు తెలిసింది. కాగా, భవిష్యత్‌లో ఇది రిపీట్ అయితే ఉరుకునేది లేదని సీఎం రవంత్ వార్నింగ్ ఇచ్చినట్టు సమాచారం. మరోవైపు.. ఎల్లుండి మధ్యాహ్నం పీసీసీ ఛీఫ్, మంత్రులతో సీఎం లంచ్ మీటింగ్ ఉండనుంది. పంచాయతీ ఎన్నికల ఫలితాలను నేతలు విశ్లేషించుకోనున్నారు. మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు. అలాగే, అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

**హస్తం జోరు..**

ఇదిలా ఉండగా.. తెలంగాణలో మూడు విడతల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ పల్లెల్లోనూ ఘనవిజయాన్ని సాధించి జయకేతనం ఎగురవేసింది. మూడు విడతల ఫలితాలను పరిశీలిస్తే.. కాంగ్రెస్ పార్టీ సుమారు 56 శాతం స్థానాలను కైవసం చేసుకుని తన తిరుగులేని ఆధిక్యాన్ని చాటుకుంది. తొలి, రెండో దశ ఎన్నికల్లో సత్తా చాటిన హస్తం పార్టీ.. మూడో విడతలోనూ అదే జోరును ప్రదర్శించింది. మూడో విడతలో 4,159 స్థానాలకు గాను 2,286 చోట్ల కాంగ్రెస్ మద్దతుదారులు విజయం సాధించారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ 1,142 స్థానాలతో సరిపెట్టుకోగా.. బీజేపీ 242 స్థానాల్లో, సీపీఐ 24, సీపీఎం 7, ఇతరులు 479 స్థానాల్లో గెలుపొందారు. తెలంగాణ రాజకీయ ముఖ చిత్రంలో అత్యంత కీలకమైన పల్లె పోరు ముగిసింది. మూడు విడతలుగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు అధికార కాంగ్రెస్ పార్టీకి ఊహించిన దాని కంటే పెద్ద విజయాన్నే అందించాయి. రాష్ట్రవ్యాప్తంగా సామాన్యుడి తీర్పు హస్తంవైపు మొగ్గు చూపినట్టు గణాంకాలు చెబుతున్నాయి. అయితే ఈ భారీ విజయం వెనుక ఉన్న ఉత్సాహాన్ని పక్కనపెట్టి పార్టీలోని అంతర్గత లోపాలను సరిదిద్దే పనిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిమగ్నమయ్యారు. గెలిచామన్న గర్వం కంటే, పార్టీ క్రమశిక్షణే ముఖ్యం అన్నట్టుగా అధిష్ఠానం వ్యవహరించిన తీరు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురు వేసింది. మూడు విడతల ఎన్నికల సరళిని పరిశీలిస్తే కాంగ్రెస్ తన పట్టును నిరూపించుకుంటూ సుమారు 56 శాతం స్థానాలను కైవసం చేసుకుంది. తుది లెక్కల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12, 733 పంచాయతీ సర్పంచి పదవులకు గానీ దాదాపు ఏడు వేలకుపైగా కాంగ్రెస్ మద్ధతు దారులు గెలుచుకున్నారు. రాష్ట్రంలోని మొత్తం 31 జిల్లాల్లో ఎన్నికల కోలాహలం నెలకొనగా, కాంగ్రెస్ పార్టీ తన ప్రభావాన్ని చాటుకుంది. ఒక్క సిద్ధిపేట జిల్లా మినహా, మిగిలిన 30జిల్లాల్లోనూ కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యాన్ని కనబరిచింది. ముఖ్యంగా నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి, నిజామాబాద్, మహబూబ్‌నగర్ వంటి కీలక జిల్లాల్లో కాంగ్రెస్ క్వీన్ స్వీప్ చేసింది. అయితే ఇంత ఘన విజయం సాధించినప్పటికీ కాంగ్రెస్ అధిష్ఠానం మాత్రం పార్టీ వైఫల్యాలపై లోతైన విశ్లేషణ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షితో కూడిన బృందం టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఫలితాలపై సమీక్ష నిర్వహించింది. ఈ క్రమంలో కొందరు ఎమ్మెల్యే తీరుపై ముఖ్యమంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వరంగల్, పాలమూరు, నల్గొండ జిల్లాలకు చెందిన సుమారు 18 మంది ఎమ్మెల్యేల పని తీరుపై రేవంత్ రెడ్డి గుర్రుగా ఉన్నట్టు సమాచారం. పార్టీ గెలిచినా, కొన్ని ప్రాంతాల్లో స్థానిక నేతల మొండివైఖరి వల్ల పార్టీకి నష్టం జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారని తెలుస్తోంది. ఎన్నికల సమయంలో పార్టీకి వ్యతిరేకంగా నిలబడిన రెబల్స్‌ను బుజ్జగించడంతో, వారిని సమన్వయం చేయడంలో దాదాపు 16 మంది ఎమ్మెల్యేలు విఫలమయ్యారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. దీని వల్ల ఓట్లు చీలి పార్టీకి తీరని నష్టం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. బంధు ప్రీతిపై ఆగ్రహం:- కొందు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, ఎమ్మెల్యేలు తమ సొంత బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడాన్ని అధిష్ఠానం తీవ్రంగా తప్పుపట్టింది. అర్హులైన కార్యకర్తలను కాదని, బంధువులకు టికెట్ ఇవ్వడం పార్టీ నియమ నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. నియోజకవర్గాల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరించిన నేతలకు సీఎం రేవంత్ రెడ్డి గట్టిగా హెచ్చరిక జారీ చేశారు. భవిష్యత్‌లో ఇలాంటివి రిపీట్ అయితే ఊరుకునేది లేదని ఆయన స్పష్టం చేశారు. పార్టీ క్రమశిక్షణకు లోబడి , నియమ నిబంధనలు పాటిస్తూ పని చేయాలని తమ వైఖరి మార్చుకోవాలని ఆదేశించారు. అధికారంలో ఉన్నామన్న అశ్రద్ధ పనికిరాదని, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన గుర్తు చేశారు. పంచాయతీ ఎన్నికల్లో సరిగ్గా పని చేయలేదంటూ 16 మంది ఎమ్మెల్యేలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం టెలికాన్ఫరెన్స్ నిర్వహించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై చర్చించారు.పలు ప్రాంతాల్లో రెబల్స్‌ను సమన్వయం చేయలేకపోయారంటూ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లపై రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు.రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడం ద్వారా పార్టీకి తీరని నష్టం చేశారని సీఎం అన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకుని పార్టీ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని ఆదేశించారు.

తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 12,733 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 7,000కు పైగా స్థానాల్లో గెలవగా, బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు 3,502కు పైగా స్థానాల్లో, బీజేపీ 688 స్థానాల్లో విజయం సాధించారు. తమకు పట్టున్న కొన్ని స్థానాలను కోల్పోవడంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా ఉంది. ఈ క్రమంలో బాధ్యులపై అధిష్ఠానం ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ పంచాయతీ ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి ఒకవైపు తిరుగులేని బలాన్ని ఇస్తే, మరోవైపు అంతర్గత ప్రక్షాళనకు అవసరమైన సంకేతాలను ఇచ్చాయి. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఈ విజయాన్ని కేవలం అంకెల్లోనే చూడటం లేదు. క్షేత్రస్థాయిలో నాయకత్వ జవాబుదారీతనాన్ని కోరుకుంటోంది. ఎమ్మెల్యేలు తమ పనితీరు మార్చుకోకపోతే భవిష్యత్‌లో పార్టీ నుంచి కఠిన చర్యలు తప్పవు అన్న సందేశం సమావేశం ద్వారా స్పష్టమైంది.

# ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తారు..

-మొదటిపేజీ తరువాయి

చేయనని స్పష్టం చేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శనివారం సాయంత్రం మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అన్ని విషయాలపై కేసీఆర్ రేపు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ మెంబర్ షిప్ మొదలవుతుందని కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి సర్కార్ కు హనీమూన్ ముగిసిందని.. ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తారని వెల్లడించారు. కేసీఆర్ బహిరంగ సభలపై రేపటి సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మీడియా అడిగిన ప్రశ్నకు కూడా కేటీఆర్ సమాధానమిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆఫీసులోనే ప్రెస్‌మీట్ పెట్టి బీఆర్ఎస్‌లోనే ఉన్నామనడం పెద్ద కామెడీ అని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ 66 శాతం స్థానాల్లో గెలిచినట్లు రేవంత్ రెడ్డి చెబుతున్నది నిజమైతే.. ఫిరాయింపు ఎమ్మెల్యేలు పది మందితో రాజీనామా చేయించి ఉప ఎన్నికకు రావాలని సవాలు విసిరారు.

**నేను ఫెయిల్ కాలేదు**

వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నేను ఫెయిల్ కాలేదని కేటీఆర్ తెలిపారు. తాను వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాకనే 32 జిల్లా పరిషత్, 136 మున్సిపాలిటీలను గెలిచామని పేర్కొన్నారు. అదే రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక సొంత పార్లమెంట్ స్థానాన్ని కూడా గెలిపించుకోలేకపోయాడని విమర్శించారు. తాను ఐరెన్ లెగ్ కాదని.. రేవంత్ రెడ్డి, రాహుల్‌గాంధీలు ఐరన్ లెగ్‌లు అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పాలనకు పంచాయతీ ఎన్నికల ఫలితాలే సూచిక అని అన్నారు. పంచాయతీ ఎన్నికల దెబ్బకు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించదని అన్నారు. మొదట మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తారని తెలిపారు. జీహెచ్‌ఎంసీల్లో మున్సిపాలిటీల విలీనం సక్రమంగా జరగలేదని ఆరోపించారు. గ్రేటర్‌ను మూడు కార్పొరేషన్లు చేయాలన్నది రేవంత్ రెడ్డి ఆలోచన అని తెలిపారు. గ్రేటర్ ఎన్నికలు ఎప్పుడు పెట్టాలనే దానిపై ముఖ్యమంత్రికి స్పష్టత లేదని అన్నారు.

**2028లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం పక్కా**

2028లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం పక్కా అని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ కిట్టీ పార్టీ ఆంటీ మాదిరిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఫార్ములా ఈ కార్ రేస్, కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ఏమీ లేదని రేవంత్ రెడ్డికి అర్థమైందని అన్నారు. రేవంత్ రెడ్డి దెబ్బకు పరిశ్రమలు ఆంధ్రాకు వెళ్లిపోతున్నాయని తెలిపారు. విరూపాక్ష అనే కంపెనీ కర్నూలుకు వెళ్లిపోయిందని తెలిపారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని.. టైమ్ కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.

**రేవంత్ నుంచి నేర్చుకోవాల్సిన అవసరమేమీ లేదు**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పార్టీపరంగా ఇవ్వమని చెప్పడానికి రేవంత్ రెడ్డి ఎవరని కేటీఆర్ ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో 50 శాతం, అసెంబ్లీ ఎన్నికల్లో 30 శాతం సీట్లు బీసీలకే ఇచ్చామని గుర్తు చేశారు. రేవంత్ నుంచి నేర్చుకోవాల్సిన అవసరం తమకేమీ లేదని స్పష్టం చేశారు. మార్కెట్ యార్డులు బీసీలకు ఇచ్చింది మేమే అని తెలిపారు. రాజకీయం వేరే.. విద్య, ఉపాధిలో బీసీలకు ఎందుకు రిజర్వేషన్లు ఇవ్వరని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.

**రేవంత్ ఒక కాలు కాంగ్రెస్‌లో.. మరో కాలు బీజేపీలో ఉంది**

అఖిలేశ్ యాదవ్ మా పాత దోస్త్ అని కేటీఆర్ తెలిపారు. అఖిలేశ్‌ను కలిస్తే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు బాధ ఎందుకు అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఏటీఎంలా మారిందని ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా స్వయంగా అన్నారని గుర్తుచేశారు. బీజేపీ ఎంపీ దుబే గృహప్రవేశానికి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు పోయాడో రామచంద్రరావు చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రేవంత్ రెడ్డి విందులు, వినోదాలు ఎవరి ఇళ్లలో జరుగుతున్నాయో తెలుసని అన్నారు. ఢిల్లీ తుగ్లక్ రోడ్డులో రేవంత్ రెడ్డి ఇల్లు రీమోడల్ చేయించిందే బీజేపీ అని తెలిపారు. బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు కాంట్రాక్టులు ఇచ్చిందే రేవంత్ రెడ్డి అని తెలిపారు. రేవంత్ రెడ్డి ఒక కాలు కాంగ్రెస్‌లో.. మరో కాలు బీజేపీలో ఉందనన్నారు. కిషన్ రెడ్డితో మాకు అండర్ స్టాండింగ్ ఉంటే.. కిషన్ రెడ్డి మాకు చేసిందేంటో చెప్పాలని డిమాండ్ చేశారు.

**రైతుల కష్టాలను ప్రపంచానికి కనిపించవద్దనే కుట్రతోనే యూరియా యాప్ తెస్తున్నారు : కేటీఆర్**

రైతులకు యూరియా సరఫరా చేసే విషయంలో ప్రభుత్వం కొత్తగా తీసుకొస్తున్న మొబైల్ అప్లికేషన్ విధానాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా వ్యతిరేకించారు. రైతుల అవసరాలకు తగ్గట్లుగా యూరియా సంచులను సరఫరా చేయలేక, ఇప్పుడు మొబైల్ యాప్ ద్వారా ఇస్తామని రైతులను మభ్యపెడుతున్నారని ఆయన విమర్శించారు. తాండూరు నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డు సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఒకప్పుడు నేరుగా దుకాణాల వద్దకే వెళ్లిన రైతులకు ఎరువులు అందించలేని ఈ చేతగాని ప్రభుత్వం, ఇప్పుడు యాప్ ద్వారా ఇస్తామంటే ఎవరూ నమ్మరని ఎద్దేవా చేశారు. ఎరువుల కోసం రైతులు పడుతున్న కష్టాలు, వారి లైన్లు బయటి ప్రపంచానికి కనిపించకుండా దాచిపెట్టేందుకే ఈ 'మొబైల్ యాప్ నాటకాన్ని' కాంగ్రెస్ మొదలుపెట్టిందని ఆయన ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల పాటు ఎరువుల కోసం రైతులు ఎప్పుడూ క్యూ లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి లేదని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీస ప్రణాళికా జ్ఞానం లేకపోవడం వల్లనే నేడు రాష్ట్రంలో యూరియా కష్టాలు మొదలయ్యాయని ఆయన అన్నారు. "కేసీఆర్‌కు రైతులపై ఉన్నట్లుగా గుండెల్లో ప్రేమ ఉంటే, రైతన్నలకు ఈ సమస్యలు వచ్చేవి కావు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ ప్రేమ, చిత్తశుద్ధి రెండూ లేవు" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ప్రభుత్వం 'లైన్లను దాచే' ప్రయత్నాలు పక్కనబెట్టి, అసలు సమస్యపై దృష్టి సారించాలని కేటీఆర్ హితవు పలికారు. రైతన్నలకు తక్షణమే అవసరమైన మేర యూరియాను సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు సమస్యలు సృష్టించడం మానేసి, చిత్తశుద్ధితో వారి సంక్షేమం కోసం పనిచేయాలని కోరారు.

## వనపర్తి కాంగ్రెస్ లో 3 ముక్కలాట

**వరంగల్ :** సిట్టింగ్ ఎమ్మెల్యే, క్యాబినెట్ ర్యాంకు పదవి ఉన్న సీనియన్ లీడర్. ఈ ఇద్దరి మధ్యే కోల్డ్‌వార్ నడుస్తుంటే..కార్పొరేషన్ ఛైర్మన్ పైగా..డీసీసీ పదవితో మరో లీడర్ ఎంటర్ అయ్యారు. ఈ ముగ్గురిది ఒకే నియోజకవర్గం. పైగా అధికార కాంగ్రెస్ పార్టీ. ఇంకే ముంది వర్గపోరు ఎలా ఉంటుందో అర్థమయ్యే ఉంటుంది. అవును వనపర్తి జిల్లా కాంగ్రెస్‌లో గ్రూప్ పాలిటిక్స్ పీక్ లెవల్‌కు చేరాయి. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్సెస్ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి మధ్య ఉప్పు-నిప్పులా వ్యవహారం నడుస్తోంది.వీరిద్దరి మధ్య మొదటి నుంచి కూడా పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. వీరిద్దరికి తోడు ఇప్పుడు మరో నేత ఎంట్రీ ఇవ్వడంతో వనపర్తి కాంగ్రెస్ పాలిటిక్స్ మరింత రంజుగా మారాయి. ఇప్పటికే ఇద్దరు కీలక నేతల మధ్య నిత్యం ఓ యుద్ధం నడుస్తుండగా..కాంగ్రెస్ పార్టీ నిర్ణయంతో మరో వర్గం తయారైనట్లు అయిందట. లేటెస్ట్‌గా ప్రకటించిన డీసీసీల జాబితాలో స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనరెడ్డికి వనపర్తి జిల్లా డీసీసీ పగ్గాలు కట్టబెట్టారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన శివసేనరెడ్డి.. గత అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి టికెట్ కూడా ఆశించారు. ఇప్పుడు శివసేన ఎంట్రీతో వనపర్తి కాంగ్రెస్ రాజకీయం రంజుగా మారిందిపంచాయతీ పోరు నేతల మధ్య వర్గపోరును మరోసారి బట్టబయలు చేసింది. గ్రూప్ వార్ కారణంగా పంచాయతీ పోరులో వనపర్తి కాంగ్రెస్ అనుకున్న ఫలితాలు సాధించలేకపోయిందట. నియోజకవర్గంలో మొత్తం 140 గ్రామ పంచాయతీలు ఉండగా..కాంగ్రెస్ సానుభూతిపరులు 85 చోట్ల గెలుపొందారు. బీఆర్ఎస్ మద్దతుదారులు 51 చోట్ల గెలుపొందారు. దీంతో నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ గట్టి పోటీ ఇచ్చినట్లు అయింది.పంచాయతీ రిజల్ట్స్ ఆశించిన స్థాయిలో రాకపోవడంతో ఎమ్మెల్యే మేఘారెడ్డి గరం గరం అవుతున్నారట. ఎప్పుడూ సౌమ్యంగా.. నెమ్మదస్తుడిగా ఉండే మేఘారెడ్డి..ఆగ్రహంతో ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. మొదటి, రెండో విడతల్లో రిజల్ట్ సరిగా రాకపోయేసరికి మూడో విడత ప్రచారంలో భాగంగా ప్రత్యర్థి పార్టీలపై అటాకింగ్ కామెంట్స్ చేశారు. తాను మద్దతిచ్చిన వారు కాకుండా ఇతరులు ఎవరు గెలిచినా..తన ఆఫీస్ గేట్ బయటే మెడపట్టి గెంటేస్తా.. గ్రామ అభివృద్ధికి నిధులు ఇవ్వనని ప్రకటించారు మేఘారెడ్డి.కట్ చేస్తే ఎన్నికల ఫలితాలపై మీడియాతో మాట్లాడుతూ.. చిన్నారెడ్డి తీరుపై విరుచుకుపడ్డారు ఎమ్మెల్యే మేఘారెడ్డి. 15 నుంచి 20 గ్రామాల్లో చిన్నారెడ్డి వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి కాకుండా ప్రత్యర్థికి చిన్నారెడ్డి సపోర్టు చేసినట్లుగా తన దగ్గరఆధారాలున్నాయని చెప్పుకొచ్చారు.వనపర్తి కాంగ్రెస్‌లో మూడు ముక్కలాట క్యాడర్‌కు హెడెక్‌గా మారిందట. నియోజకవర్గానికి చెందిన ముగ్గురు నేతలు..కీలక పదవుల్లో ఉండటంతో..క్యాడర్, లీడర్లు మూడు గ్రూపులుగా విడిపోయారట. ఏ లీడర్ వెంట నడవాలో..ఎవరి దగ్గరికి వెళ్తే ఏ నేతకు కోపం వస్తుందోనని మథన పడుతున్నారట కార్యకర్తలు.ఎమ్మెల్యే మేఘారెడ్డి, సీనియర్ నేత చిన్నారెడ్డి వర్గంగా కాంగ్రెస్ రెండుగా చీలిపోగా..ఇప్పుడు శివసేనరెడ్డి ఎంట్రీ ఇవ్వడంతో కథ గమ్మత్తుగా మారిందంటున్నారు. రానున్న రోజుల్లో డీసీసీ అధ్యక్షుడిగా ఉన్న శివసేనరెడ్డి కూడా తన వర్గాన్ని బలంగా ప్రోత్సహించడం స్టార్ట్ చేస్తే..వనపర్తి కాంగ్రెస్ రాజకీయం..మరింత రచ్చకెక్కడం ఖాయమంటున్నారు కార్యకర్తలు. పార్టీ పెద్దలు జోక్యం చేసుకుని వనపర్తి హస్తంలో గ్రూప్ పాలిటిక్స్‌కు చెక్ పెట్టాలని కోరుతున్నారు. అధిష్టానం ఏం చేయబోతోందో చూడాలి మరి.

## రిపోర్ట్ ఇవ్వాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

ఫీజుల వసూళ్లపై నిఘా ఉంచాలని మంత్రి అన్నారు. ప్రైవేట్ కాలేజీల్లో విద్యార్థుల ఆర్థిక ఇబ్బందులు, యాజమాన్యాల తీరుపై అధ్యయనానికి ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది. మెడికోల ఆత్మహత్యల నివారణకు కాలేజీల్లో సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులతో కౌన్సెలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని దామోదర రాజనర్సింహ ఆదేశించారు. పెరిగిన కాలేజీలకు అనుగుణంగా కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ పటిష్టం చేయడానికి సిబ్బంది పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. హెల్త్ యూనివర్సిటీ సేవలను వేగవంతం చేసేలా కార్యకలాపాలన్నీ పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్, లైబ్రరీలు, స్కిల్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.

## త్వరలో మావోయిస్టు రహిత రాష్ట్రంగా తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర కమిటీ సభ్యులు. వీరంతా లొంగిపోతే తెలంగాణ మావోయిస్టు రహిత రాష్ట్రంగా మారనుంది. మధ్యప్రదేశ్ ఇప్పటికే (డిసెంబర్ 11న సీఎం మోహన్ యాదవ్ ప్రకటన) మావోయిస్టు రహిత రాష్ట్రంగా గుర్తింపు పొందింది. ఆపరేషన్ కగార్ లక్ష్యం కంటే ముందే ఈ ఫలితం దక్కింది. ఇక, తెలంగాణలో మిగిలిన కేడర్లు లొంగిపోయేందుకు రెడీగా ఉన్నట్టు సమాచారం.

## పంచాయతీల్లో ఆర్థిక కష్టాలు

-మొదటిపేజీ తరువాయి

జీతభత్యాలకు 30 %, వీధి దీపాలు, పారిశుధ్యం, మంచి నీరు తదితర వాటికి 15 % చొప్పున, రహదారులు, కాల్వలకు 20, ఇతర అవసరాలకు 10 % నిధులు వెచ్చించాల్సి ఉంటుంది.

**ట్రాక్టర్ల కిస్తీలు కట్టలేని పరిస్థితి**

2019లో ఎన్నికల తరువాత అదిలాబాద్ జిల్లాకు రూ.118.95 కోట్లు మంజూరయ్యాయి. అయితే గత మూడు సంవత్సరాల నుంచి నిధుల్లో పూర్తిగా కోత పడింది. 2022-2023లో రూ.52.32 కోట్లు రాగా, 2023-2024లో రూ.39.61 కోట్లకు తగ్గింది. గత సంవత్సరం కేవలం రూ.26.10 కోట్లు వచ్చాయి. చివరకు ట్రాక్టర్ల కిస్తీలు కట్టలేని పరిస్థితి ఎర్పడింది.

**ఇలా ఆదాయం సమకూర్చుకోవాలి**

ప్రతి పంచాయతీకి ప్రభుత్వ గ్రాంట్లు, సొంత వనరుల ద్వారా, తమ వాటాగా లభించేవి, విరాళాల ద్వారా ఆదాయం వస్తుంది. జనాభాను బట్టి ఒక్కో వ్యక్తికి రూ.618 చొప్పున ప్రభుత్వ గ్రాంటు మంజూరు అవుతుంది. సొంత వనరుల్లో ఇంటి పన్నులతో పాటు ప్రత్యేకంగా లే అవుట్ ఫీజు, లైసెన్స్ ఫీజు, భవన నిర్మాణాలకు అనుమతుల రుసుం, సంతల రుసుము, కాంపౌండింగ్ ఫీజు, వేలం ద్వారా వచ్చే ఆదాయం ఉంటుంది.

**ఈ విధంగా స్పందిస్తేనే**

ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకొని స్పందిస్తే సగం సమస్యలను పరిష్కరించే వీలు ఉంటుంది. ఉపాధి హామీ కింద కొన్ని పనులు పూర్తి చేసుకునే వెసులుబాటు ఉంటుంది. వీటితో పాటు సమస్యలను ఎమ్మెల్యే, ఎంపీల దృష్టికి తీసుకువెళ్లి నిధులు రాబట్టుకోవచ్చు.

**సర్పంచి ప్రధాన విధులు : -**

మొదటి పాలకవర్గ సమావేశం నిర్వహించిన రోజు నుంచి 5 సంవత్సరాల పాటు సర్పంచి పదవిలో ఉంటారు. గ్రామ పంచాయతీ మీటింగ్‌లకు గ్రామ సభలకు అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు.
రెండు నెలలకు ఒకసారి పాలకవర్గ సమావేశం నిర్వహించాలి.
సంవత్సరంలో జరిగే ఆరు మీటింగ్‌ల్లో ప్రత్యేకంగా 2 సమావేశాల్లో వృద్ధులు, మహిళలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి చర్చించాలి.
పంచాయతీ సభ్యుడు అనర్హతకు గురైతే జిల్లా పంచాయతీ అధికారికి సమాచారం ఇవ్వాలి.
పంచాయతీ రికార్డుల తనిఖీ, అధికారుల నుంచి సమాచారం పొందడం.
రైతన్నలకు అప్రమత్తం చేస్తూ ఏఏ భూముల్లో ఏఏ కాలంలో ఎలాంటి పంటలు సాగు చేయాలనే దానిపై అవగాహన కల్పించాలి.
పంచాయతీ కార్యదర్శిపై పాలనాపరమైన నియంత్రణ.
పాలకవర్గాల తీర్మానాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సమకూరే నిధులను గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలి.
ఆదాయ వనరులు పెంపు ఏర్పాట్లు చేయడం, వాణిజ్య సముదాయాలను నిర్మించి పంచాయతీ ఆదాయం పెంచుకునే ప్రయత్నం చేయాలి.

**అత్యవసర అధికారాలు : -**

సర్పంచికి అత్యవసర పరిస్థితుల్లో నిర్ణయాలు తీసుకునే అధికారం ఉంటుంది. భూకంపాలు సంభవించినప్పుడు, అంటువ్యాధులు ప్రబలినప్పుడు, వరదలు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు విచక్షణ అధికారాలను కలిగి ఉంటారు.


**ఉప సర్పంచి ఏం చేయాలి? : -**

సర్పంచి అందుబాటులో లేని సమయంలో పంచాయతీ సమావేశాలకు అధ్యక్షత వహించవచ్చు.
సర్పంచి పదవి ఏదైనా కారణంతో ఖాళీ అయితే తిరిగి ఎన్నిక జరిగే వరకు ఉప సర్పంచే సర్పంచిగా ఉంటారు. కొత్త పంచాయతీరాజ్ చట్టంలో చెక్‌పవర్ భాగస్వామ్యం కల్పించటంతో ఉప సర్పంచులు ప్రస్తుతం కీలకంగా మారారు.

**వార్డు సభ్యుల విధులు : -**

పంచాయతీ సమావేశాల్లో తప్పనిసరిగ్గా పాల్గొనాలి.
సమావేశ ఎజెండాపై అవగాహన ఏర్పరచుకుని సభలు, సమావేశాల్లో అభిప్రాయాలను వెల్లడించాలి. సంబంధిత వార్డు సమస్యలు, అవసరాలను గ్రామ సభల్లో, పాలకవర్గ మీటింగ్‌లో చర్చించాలి. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. పాలకవర్గ సమావేశాలకు రెండు రోజుల ముందు ప్రజావసరాలు, వార్డుల సమస్యలు గుర్తించాలి.

## మార్చి వరకు ఎన్నికలలేే...




**వరంగల్ :** పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన ఉత్సాహంతో మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతుంది. వీలుంటే వచ్చే నెలలో ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తుంది. పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ అదే ఊపులో మున్సిపల్ ఎన్నికలకు వెళ్లాలన్న నిర్ణయంతో ఉంది. ఈ మేరకు త్వరలోనే ఎన్నికల కమిషన్ కు లేఖ రాసే అవకాశముంది. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం నుంచి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు లేఖ రాయనుంది. త్వరలో జరగనున్న మంత్రి వర్గ సమావేశంలో చర్చించి ఈ మేరకు నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.పంచాయతీ ఎన్నికల్లో పార్టీ గుర్తులుండవు. కానీ అదే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ గుర్తులుంటాయి. అందులో స్పష్టంగా ఎవరికి ఎన్ని స్థానాలు వచ్చాయన్నది తేలుతుంది. పట్టణ ప్రాంత ఓటర్లు తమకు పట్టం కడతారని కాంగ్రెస్ భావిస్తుంది. ప్రభుత్వం తన పట్టును పట్టణాల్లో నిలుపుకునేందుకు ఈ మేరకు త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు జరిపితే ఆశించిన ఫలితాలు దక్కుతాయని కాంగ్రెస్ భావిస్తుంది. ముందుగా పట్టణాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటలను ఉండేలా ప్లాన్ చేసుకుంటుంది.మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి వెళితే మంచి ఫలితాలు సాధించవచ్చని నమ్ముతుంది. బీసీలు అండగా నిలుస్తారని, తద్వారా మున్సిపల్ ఎన్నికల్లో కూడా జెండా ఎగురవేయవచ్చని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తుంది. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఈ మేరకు మంత్రి వర్గ సమావేశంలో చర్చించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు లేఖ రాయాల్సి ఉంది. మున్సిపల్ ఎన్నికల తర్వాత జడ్పీ ఎన్నికలు నిర్వహించాలన్నది ఎన్నికల కమిషన్ అభిప్రాయం కావడంతో ఆ మేరకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అంతా సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. మొత్తం మీద ఇక మరో మూడు నాలుగు నెలలు తెలంగాణలో ఎన్నికల వేడి కొనసాగే అవకాశముంది.

# హుకుంపేట వారపు సంతలో రైతుల పంటలకు గిట్టుబాటు ధర భరోసా

**అరకు ఏఎంసీ వైస్ చైర్మన్ కంబిడి జ్ఞాన ప్రకాష్ ఆకస్మిక తనిఖీ**

**సామాన్యుడి అస్త్ర అల్లూరి:** రైతుల శ్రమకు తగిన ఫలితం దక్కాలనే సంకల్పంతో హుకుంపేట వారపు సంతను అరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) వైస్ చైర్మన్ కంబిడి జ్ఞాన ప్రకాష్ ఈరోజు సందర్శించారు. సంతలో రైతులు పండించి తీసుకొచ్చిన పిప్పలమూడి, పసుపు, అల్లం వంటి వాణిజ్య పంటలను స్వయంగా పరిశీలించి, వాటికి సరైన గిట్టుబాటు ధర కల్పించేలా తక్షణ చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఏఎంసీ డైరెక్టర్లు కొర్ర వాసుదేవ్ , శ్రీ బలిజ కోటేశ్వరరావు బిల్లీ రత్నకుమార్ వర్తకులతో విస్తృతంగా చర్చలు జరిపారు. రైతుల నుంచి పంటను తక్కువ ధరలకు కొనుగోలు చేయడం సరికాదని, మార్కెట్‌లో ఉన్న ప్రస్తుత ధరలకు అనుగుణంగా న్యాయమైన ధర చెల్లించాల్సిందేనని వర్తకులకు స్పష్టమైన హెచ్చరికలు చేశారు. రైతులకు ఏఎంసీ భరోసా రైతులు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించడమే ఏఎంసీ ప్రధాన లక్ష్యమని డైరెక్టర్లు పేర్కొన్నారు. రైతులపై ఎలాంటి దోపిడీ జరగకుండా సంతల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. ఏఎంసీ ప్రతినిధుల జోక్యంతో ధరల విషయంలో సానుకూల వాతావరణం నెలకొనడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు కొర్ర వాసుదేవ్, బలిజ కోటేశ్వరరావు, పడాల్, కోరుబిల్లి సూర్యకాంతం, పక్క నీలమ్మ తదితరులు పాల్గొని రైతులకు పూర్తి మద్దతు ప్రకటించారు. నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తాం ఈ సందర్భంగా వైస్ చైర్మన్



కంబిడి జ్ఞాన ప్రకాష్ మాట్లాడుతూ, "రైతులే మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. వారి పంటలకు న్యాయమైన ధర లభించే వరకు ఏఎంసీ అండగా ఉంటుంది. హుకుంపేట వారపు సంతతో పాటు పరిసర ప్రాంతాల సంతల్లో కూడా ధరలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తాం" అని భరోసా ఇచ్చారు.

## అల్లూరి జిల్లాకు 10 నూతన అంబులెన్స్ ప్రారంభించిన అరకు ఎంపీ గుమ్మ తనూజ రాణి, జిల్లా కలెక్టర్



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఏజెన్సీ మరుమూల ప్రాంతాల నుండి రోగులకు తరలించుటకు, సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను అప్పటి రాజ్యసభ సభ్యులు డాక్టర్ వి. విజయసాయి రెడ్డి పార్లమెంట్ నిధుల సౌజన్యంతో ఏర్పాటుచేసిన 10 నూతన అంబులెన్స్ లను సమకూర్చి అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనూజ రాణి, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఈరోజు పాడేరులోని ఐ.టి.డి.ఏ , కార్యాలయం ఆవరణలో ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనూజ రాణి మాట్లాడుతూ మారుమూల గ్రామాల ప్రజలను అత్యవసర సమయాల్లో సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించేందుకు ఈ అంబులెన్స్ లు ఎంతో దోహదపడతాయని గిరిజన ప్రాంత ప్రజలు,రోగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను మరింత బలోపేతం చేసే దిశగా ఈ అంబులెన్స్ లు ఉపయోగపడతాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను మరింత బలోపేతం చేసే దిశగా ఈ అంబులెన్స్ లు ఏర్పాటు జరిగిందని ఆయన పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో ఇప్పటికే పి.హెచ్.సి అంబులెన్స్ లు, 108 అంబులెన్స్ సేవలు, 102 (తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్) వాహన సేవలు, 104 వాహన వైద్య శిభిరాలు, బైక్ అంబులెన్స్ సేవల ద్వార రోగులను సకాలంలో ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించడం జరుగుచున్నదని అన్నారు. ఈ కార్యక్రమానికి మత్యరాస విశ్వేశ్వరరాజు శాసన సబ్యులు పాడేరు నియోజకవర్గం, ఏం.ఎల్.సి డా. కుంబ రవిబాబు గిడ్డి ఈశ్వరి మాజీ శాసన సబ్యులు పాడేరు నియోజకవర్గం, జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. కృష్ణమూర్తి నాయక్ , అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.ఎన్ ప్రతాప్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. సి హెచ్ కమల కుమారి, జిల్లా కార్యక్రమ పర్యవేక్షణ అధికారి(ఎన్.ఎచ్.ఏం) డా కిరణ్ కుమార్, పి.హెచ్.సి వైద్యాధికారులు, పాడేరు యం.పి.పి ఎస్ రత్నాలమ్మ, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సజ్జలను కలిసిన మందపల్లి రవికుమార్.



**సామాన్యుడి అస్త్రం కోనసీమ:** తాడేపల్లి వైసిపి కేంద్ర కార్యాలయం లో సజ్జల రామకృష్ణ రెడ్డి నీ మండపేట నియోజక వర్గ వైసిపి ఆర్టిఐ అధ్యక్షులు కౌన్సిలర్ మందపల్లి రవికుమార్, వైసిపి జిల్లా ప్రధాన కారదర్శి యర్రగుంట మణికంఠ ( అయ్యప్ప,) లు మర్యాదపూర్వకంగా కలిశారు. మండపేట నియోజక వర్గ వైసిపి పరిస్తితి అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలు ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు పై ప్రజల్లో ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు.

## రిటర్నింగ్ అధికారి నిర్లక్ష్యంపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలంలోని వాగోడ్డు రామన్నపల్లి గ్రామంలో ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారి నిర్లక్ష్యంగా, ఏకపక్షంగా వ్యవహరించారని ఆరోపిస్తూ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన కారింగుల స్వప్న రాజేందర్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా గ్రామానికి వచ్చిన ఆర్వో (ప్రోసిడింగ్ అధికారి), ఎన్‌హెచ్ అధికారులు ఎన్నికల నియమాలకు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపించారు. ఎన్నికల్లో పోటీ చేసిన చింత శ్రీలత రాంబాబు అభ్యర్థి ఇంట్లో ఎన్నికల ముందు రోజు అధికారులు బస చేశారని, దాని వల్ల బ్యాలెట్ బాక్స్‌లో దొంగ ఓట్లు పడినట్లుగా అనుమానం ఉందని తెలిపారు. ఇదే తమ ఓటమికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఈ విషయమై గ్రామ ప్రజలతో కలిసి రీకౌంటింగ్ నిర్వహించాలని ఎన్నికల అధికారులకు వినతిపత్రం అందజేశామని, అయినప్పటికీ అధికారులు రీకౌంటింగ్‌కు నిరాకరించడంతో పాటు అభ్యర్థులను లోపలికి కూడా అనుమతించలేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో సుమారు 200 మంది గ్రామస్థులు ధర్నా నిర్వహించినా అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదని తెలిపారు. అనంతరం పోలీసులు వచ్చి ధర్నాను విరమింపజేశారని చెప్పారు. అంతేకాకుండా ఎన్నికల ఫలితాల ప్రకటన సమయంలో ఓడిన అభ్యర్థుల సంతకాలు తీసుకోకుండా, గ్రామ ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా చింత శ్రీలత రాంబాబును సర్పంచ్‌గా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారని ఆరోపించారు. పోలింగ్ బూత్‌లలో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై మళ్లీ సమగ్ర వెరిఫికేషన్ చేయించి, ఎన్నికల ప్రక్రియలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు

## పండయ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ బొమ్మి ఇశ్రాయేలు

**మాజీ ఎంపీ చింత అనురాధ.**

**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా** అల్లవరం మండలం డి.రావులపాలెం గ్రామానికి చెందిన శ్రీ మానుకొండ కృష్ణ గారి తండ్రి శ్రీ మానుకొండ పండయ్య ఇటీవల స్వర్గస్తులైనారు. వీరి అకాల మరణానికి చింతిస్తూ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు మరియు రాష్ట్ర ఎస్సీ సంక్షేమ అభివృద్ధి కమిటీ సభ్యు లు శ్రీ బొమ్మి ఇజ్రాయిల్ అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ వైఎస్ఆర్సిపి రైతు రాష్ట్ర విభాగం అధ్యక్షులు శ్రీ జున్నూరి రామారావు (బాబి)అల్లవరం జడ్పిటిసి శ్రీమతి కొనుకు గౌతమి మహేష్ కొమరగిరిపట్నం సర్పంచ్



విజయశ్రీ బెండమూర్లంక సర్పంచ్ సీతారత్నం డి రావులపాలెం గ్రామ కమిటీ అధ్యక్షులు పెద్దిరెడ్డి రాము వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బళ్ల శివప్రసాద్ వార్డ్ మెంబర్ బళ్ల రత్నకుమార్ రేవు శ్రీను నవుంద్రు రాజు పోతుమూడి శ్రీను పెనుమాల విక్రం బళ్ల దినేష్ బుంగ ఆనందశేఖర్ రాజేష్ పొలమూరి బాబులు గారు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక పోరాట యోధుడు పెంచులయ్య కుటుంబానికి విరాళాలు ఇచ్చి ఆడుకోండి.

**అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ.**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :**ఎస్ఎఫ్ఐ అల్లూరి జిల్లా కమిటీ. అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం సామాజిక అసమానతల, పోరాట యోధుడు, ప్రజానాట్యమండలి కళా కారుడు,సీపీఎం పార్టీ నాయకుడు, కామ్రేడ్, పెంచులయ్య కుటుంబానికి విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు జీవన్ కృష్ణ కార్తీక్ చిన్నారావు ఆధ్వర్యంలో ఈరోజు శనివారం వారపు సంతలో విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమానికి ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యాయులు టి క్రిష్ణరావు పాల్గొని సంఘీభావం తెలుపుతూ విరాళాలు సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువతరం అనేక చెడు వ్యసనాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకొంటున్నారన్నారు. మద్యం డగ్స్, నల్లమందు, గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు అలాటుపడి చేజేతులా తమ భౌషత్తు కోల్పోతున్నారు.అటువంటి రుగ్మతలను సమాజం నుండి నిర్మూలించడం కోసం తన కళల ద్వారా యువతరానికి చైతన్యం చేసే ప్రజా కళాకారుడు కామ్రేడ్ పెంచులయ్య అన్నారు.నెల్లూరులో నవంబర్ 28నా గంజాయి నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం ముగించుకొని వెళుతున్న



పెంచులయ్యను, గంజాయి మాఫియా లేడీ డాన్ కామాక్షి అతి దారుణంగా హత్య చేసిందన్నారు. పెంచులయ్య కు భార్య,ముగ్గురు పిల్లలు ఉన్నారని తెలిపారు. డ్రగ్స్,గంజాయి సమూలంగా అంతం చేయడానికి రాష్ట్రప్రభుత్వం సుత్తశుద్ధితో కట్టుబడి ఉందని ప్రచారం చేసుకొంటుంది, తప్పా చేసింది శూన్యం అన్నారు. గంజాయి నిర్మూలనకు ప్రాణాలు బలిగొన్న పెంచులయ్య కుటుంబానికి కనీసం ఆదుకోలేదన్నారు. అది ప్రభుత్వం యొక్క అది పభుత్వ సిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. మానవతావాదులు తమకు తోచిన విరాళలు ఇచ్చి పెంచులయ్య కుటుంబానికి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్ ,జీవన్ కృష్ణ, నాయకులు చిన్నారో, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కె నందిని,జాన్ పడాల్ టీ.చరన్ ,శదీప్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సమక్క సారలమ్మ జాతర, వెంకటేశ్వర స్వామి

**బ్రహ్మోత్సవాలకు మౌలిక వసతులు కల్పించాలి**

**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** శ్రీ సమక్క సారలమ్మ జాతర, వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు మౌలిక వసతులు కల్పించాలి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించిన 15వ వార్డు మాజీ కౌన్సిలర్ పాతకాల రమేష్ జమ్మికుంట పట్టణ పరిధిలోని కేశవపూర్ 15వ వార్డులో జనవరి 28, 29, 30, 2026 తేదీలలో ఘనంగా నిర్వహించనున్న శ్రీ సమక్క సారలమ్మ జాతరతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సజావుగా జరిగేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ 15వ వార్డు మాజీ కౌన్సిలర్ పాతకాల రమేష్ జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాతకాల రమేష్ మాట్లాడుతూ, జాతర, బ్రహ్మోత్సవాల సందర్భంగా వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. వినతిపత్రంలో కోరిన ముఖ్య అంశాలు: కోరపల్లి రోడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కమాన్ నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ముందు వరకు, అక్కడి నుంచి కేశవపూర్‌కు వెళ్లే మార్గంలో ఉన్న సైడ్ లైటింగ్‌లను వెంటనే రిపేర్ చేయాలి. ఎఫ్‌సీఐ రోడ్ కెనాల్ నుంచి శ్రీ సమక్క సారలమ్మ జాతర, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు మరమ్మతులు చేపట్టాలి. జాతర ప్రాంగణంలో భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు చెట్ల చుట్టూ నిర్మించిన గద్దెలను మరమ్మతు చేయాలి. జాతర వద్ద ఉన్న బాత్రూమ్‌లను శు



భ్రపరచి, అవసరమైన రిపేర్ పనులు చేయాలి. జాతర సమయంలో భక్తులు స్నానాలు చేయడానికి తగిన నీటి సౌకర్యం కల్పించాలి. జాతరకు వచ్చే అన్ని మార్గాలను శుభ్రం చేసి పారిశుధ్య చర్యలు చేపట్టాలి. జాతర, బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు మున్సిపల్ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని మాజీ కౌన్సిలర్ పాతకాల రమేష్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్‌ను కోరారు

## టేకుర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ తోడేటి శ్రీనివాస్ ని సన్మానించిన బిజెపి మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట:** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన బిజెపి బలపరిచిన అభ్యర్థులు టేకుర్తి గ్రామ సర్పంచ్ తోడేటి శ్రీనివాస్ ని మరియు వార్డు వార్డ్ మెంబర్లుగా పైడిమల్ల రవీందర్ కన్నూరి మంజుల యమ రజిత మోతె లక్ష్మి మోతే కిషన్ తోడేటి శ్రీనివాస్ లను ఇల్లందకుంట మండల మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను మండలంలో గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో బిజెపి అభ్యర్థులు గెలిచిన గ్రామాల్లో ఈటల రాజేందర్ సహకారంతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామాలను అభివృద్ధి పరుస్తామని తిరుపతి రెడ్డి హామీ ఇచ్చారు. రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో ఇల్లందకుంట మండలంలో బిజెపి సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్ మరియు బిజెపి నాయకులు మాదాస్ మొగిలి తోడేటి హరీష్ తోడేటి రమేష్ మోటపోతుల బాలరాజు మోటపోతుల రమేష్ శ్రీపతి రమేష్ నేరెళ్ల మొగిలి శ్రీపతి శ్రీను పైడి స్వామి మోటపోతుల శ్రీనివాస్ వడ్ల శ్రీను నాయకపు సుదర్శన్ తోడేటి మొగిలి పైడిమల్ల శంకరయ్య మోతే స్వామి కన్నూరి కుమార్ కన్నూరి వాసు చందు జితేందర్ శ్రీమాన్ కోటగిరి జితేందర్ జగన్ రెడ్డి మధుకర్ రెడ్డి పాల్గొనడం జరిగింది

## కనగర్తి సర్పంచ్‌కు ఘన సన్మానం

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు చేతుల మీదుగా సత్కారం**



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట :** కనగర్తి గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ రామంచ సంపత్, ఉప సర్పంచ్ వట్టపల్లి శరత్తో పాటు వార్డు సభ్యులు మాడుగుల శ్రీలత, కలకోటి సమ్మయ్య, రామంచ స్వప్న, బచ్చల సుమలత, బచ్చలి మౌనికలను భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, ఇల్లందకుంట మండల మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంపత్ రావు, తిరుపతి రెడ్డిలు మాట్లాడుతూ, బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిన గ్రామ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఈటల రాజేందర్ సహకారంతో బీజేపీ పాలిత గ్రామాలకు పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో హుజూరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ సత్తా చాటుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, దుశేటి ఓంకార్, మట్ట బాల్ రెడ్డి, బచ్చలి సతీష్, బచ్చలి భాను, రామంజి సుధాకర్, కొమ్ము అశోక్, అనిల్ తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# హుజురాబాద్ గడ్డకు రుణం తీర్చుకుంటా

**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :**అభివృద్ధికి నా వంతు పూర్తి స్థాయి కృషి చేస్తా: ఎమ్మెల్సీ డా. బల్మూర్ వెంకట్ హుజురాబాద్, తనకు రాజకీయ జన్మనిచ్చి నేడు శాసనమండలి సభ్యునిగా ఈ స్థాయిలో నిలబెట్టిన హుజురాబాద్ గడ్డకు రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత తనపై ఉందని ఎమ్మెల్సీ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బల్మూర్ వెంకట్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ మద్దతుదారులైన నూతన సర్పంచులను ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకట్ కీలక వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతోందని వెంకట్ పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బీఆర్ఎస్ పార్టీలు లోపాయికారి ఒప్పందాలు చేసుకొని కాంగ్రెస్ అభ్యర్థులను ఎలాగైనా ఓడించాలని శతవిధాల ప్రయత్నించాయని ఆయన విమర్శించారు. అయితే ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతిలో కాంగ్రెస్ వైపు నిలిచారని స్పష్టం చేశారు. సుమారు 30కి పైగా స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులు ఘన విజయం సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాజకీయంగా తాను ఎదగడానికి హుజురాబాద్ నియోజకవర్గమే ప్రధాన కారణమని వెంకట్ అన్నారు. ఇక్కడి కార్యకర్తలు, ప్రజలు తనపై చూపిన ప్రేమే తనను ఈ స్థాయికి చేర్చిందని చెప్పారు. భవిష్యత్తులో హుజురాబాద్ నియోజకవర్గం మంజూరు చేయించడంతో పాటు తన వంతు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో




పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాసంగి పంట కాలానికి యూరియా పంపిణీలో డిజిటల్ విప్లవం

ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌తో రైతులకు పారదర్శక విధానం



**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం యాసంగి పంట కాలంలో రైతులకు యూరియా ఎరువులు సకాలంలో, న్యాయంగా, పారదర్శకంగా అందించేందుకు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను ప్రవేశపెట్టిందని మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ తెలిపారు. ఈ యాప్ ద్వారా ఎరువుల పంపిణీలో ఇప్పటివరకు ఎదురవుతున్న గందరగోళం, అక్రమాలు, కొరత వంటి సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించేందుకు జమ్మికుంట మండలంలోని మడిపల్లి, నాగంపేట్, తనుగుల గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్‌తో పాటు ఏఈఓలు రాంప్రసాద్, మహేందర్, అచ్యుత్ పాల్గొని రైతులకు యాప్ డౌన్‌లోడ్ చేయడం నుంచి యూరియా బస్తాలు కొనుగోలు చేసే వరకు ప్రతి దశను స్పష్టంగా వివరించారు. రైతులు తమ మొబైల్ ఫోన్లలో ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని, భూమి పట్టాదార్ పాస్‌బుక్‌కు అనుసంధానించబడిన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ కావాలని అధికారులు సూచించారు. లాగిన్ అయిన తర్వాత రైతు భూమి విస్తీర్ణం, సాగు చేస్తున్న పంట రకాన్ని ఆధారంగా తీసుకుని అవసరమైన యూరియా ఎరువుల మోతాదును యాప్ భూమి వివరాల ఆధారంగా రైతుకు అర్హమైన యూరియా బ్యాగుల సంఖ్య యాప్‌లో స్పష్టంగా చూపిస్తుందని పేర్కొన్నారు. అర్హతకు అనుగుణంగా అవసరమైన యూరియా బ్యాగుల సంఖ్యను రైతు ఎంటర్ చేసి, స్టాక్ అందుబాటులో ఉన్న డీలర్ షాప్‌ను ఎంపిక చేసుకుని బుకింగ్ కన్ఫర్మ్ చేయాలని తెలిపారు. బుకింగ్ పూర్తైన తర్వాత రైతులు 24 గంటలలోపు సంబంధిత డీలర్ షాప్‌కు వెళ్లి యూరియా బస్తాలను కొనుగోలు చేయవచ్చని చెప్పారు. ఈ విధానం వల్ల డీలర్ షాపుల వద్ద అనవసర రద్దీ, క్యూ లైన్లు పూర్తిగా తగ్గుతాయని అధికారులు వివరించారు. భూమి విస్తీర్ణాన్ని బట్టి యూరియా కొనుగోలు స్పెల్స్‌ను ప్రభుత్వం స్పష్టంగా నిర్ణయించినట్లు తెలిపారు. 1 ఎకరం విస్తీర్ణం ఉన్న రైతు 1 స్పెల్ 1 నుంచి 5 ఎకరాలు ఉన్న రైతు 2 స్పెల్స్ 5 నుంచి 20 ఎకరాలు ఉన్న రైతు 3 స్పెల్స్ 20 ఎకరాలకంటే ఎక్కువ భూమి ఉన్న రైతు 4 స్పెల్స్ ప్రతి స్పెల్ మధ్య 15 రోజుల గ్యాప్ ఉండేలా యూరియా బస్తాలను కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించారని తెలిపారు. దీని వల్ల ఎరువుల దుర్వినియోగం, నిల్వలు దాచడం వంటి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని పేర్కొన్నారు. పట్టాదార్ పాస్‌బుక్ కలిగిన రైతులే కాకుండా కౌలు రైతులు, పట్టాదార్ పాస్‌బుక్ లేని రైతులు కూడా ఈ యాప్ ద్వారా యూరియా బస్తాలను కొనుగోలు చేయవచ్చని అధికారులు స్పష్టం చేశారు. ఇది కౌలు రైతులకు ఎంతో ఉపయోగకరమని, ఇప్పటివరకు ఎదురైన ఇబ్బందులకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీలో పూర్తిస్థాయి పారదర్శకత నెలకొంటుందని అధికారులు వివరించారు. పంట, భూమి విస్తీర్ణం ఆధారంగా న్యాయమైన కేటాయింపు జరుగుతుందని, మధ్యవర్తులు తెలిపారు. ముఖ్యంగా డీలర్ షాపుల వద్ద ఏర్పడే వివాదాలు, అనవసర ఒత్తిళ్లు తగ్గుతాయని అన్నారు. ఈ యాప్ యూరియా కొనుగోలు కొరకు మాత్రమే నిర్దేశించబడినదని, ఇతర ఎరువులకు వర్తించదని అధికారులు స్పష్టం చేశారు. రైతులకు యాప్‌పై పూర్తి అవగాహన కల్పించి, వారి అనుమానాలన తో నే నివృత్తి చేసినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, యూరియా కొరత లేకుండా యాసంగి పంటలను సమర్థవంతంగా సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. ఎలాంటి సందేహాలు ఉన్నా సమీపంలోని వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.

# కేంద్ర నిధులతో గ్రామాల అభివృద్ధి

సిరిసేడు సర్పంచ్‌కు ఘన సన్మానం



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట:** సిరిసేడు గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన బిజెపి బలపరిచిన అభ్యర్థులను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. సిరిసేడు గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన రేణుకుంట్ల శ్యామల కుమార్, ఉప సర్పంచ్ నాగపురి వంశీతో పాటు వార్డు సభ్యులను బిజెపి ఇల్లందకుంట మండల మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, బిజెపి అభ్యర్థులను గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామపంచాయతీల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఈటల రాజేందర్ సహకారంతో బిజెపి గెలిచిన గ్రామాల్లో అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. అలాగే రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో ఇల్లందకుంట మండలంలో బిజెపి సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్‌తో పాటు బిజెపి నాయకులు రమేష్, దుర్గయ్య, సంజీవ్, జలపతి, లింగయ్య, దేవేందర్, సది, కుమారస్వామి, సంతోష్, చిన్న రాయుడు, శేఖర్, రవి, సురేష్, అనిల్ కుమార్, ముస్తఫా, అశోక్, మధుకర్, అనిల్, జగన్ తదితరులు పాల్గొన్నారు

## హోం టార్గెట్ గా పవన్

**విజయవాడ :** జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పోలీసు వ్యవస్థపై కొన్ని వ్యాఖ్యలు చేశారు. విశాఖలో కొంత మంది వచ్చి దాడి చేస్తే పోలీసులు పట్టించుకోలేదన్నారు. శాంతిభద్రతల విషయంలో ఎస్పీలు కఠినంగా ఉండాలన్నారు. వృద్ధి రేటు సాధించడానికి లా అండ్ ఆర్డర్ చాలా ముఖ్యమన్నారు. గతంలో జరిగిన కలెక్టర్ల సమావేశంలో స్మగ్లింగ్, గంజాయి రవాణా , శాంతిభద్రతల అంశాలను ప్రస్తావించారు. అధికారులు నిస్సహాయత వ్యక్తం చేస్తే సామాన్యుడు ఎవరి వద్దకు వెళ్తాడు?" అని నిలదీశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మూడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినా స్మగ్లింగ్ ఆగకపోవడంపై ఆయన పోలీసు ఉన్నతాధికారుల బాధ్యతను ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ ప్రధానంగా పోలీసు శాఖలోని 'నిర్లిప్తత'ను ఎండగడుతున్నారు. గత ప్రభుత్వం నుంచి వచ్చిన పద్ధతులను ఇంకా కొందరు అధికారులు పాటిస్తున్నారని, నిందితుల అరెస్టు విషయంలో కులమతాలను చూడటం ఏంటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల మౌనం వల్లే వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అధికారులు పాత ధోరణిలోనే ఉండటాన్ని ఆయన సహించలేకపోతున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో మహిళలపై వస్తున్న అసభ్యకర పోస్టుల విషయంలో పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబడుతున్నారు. పవన్ కల్యాణ్ ఇలా సొంత కూటమిలోని హోంశాఖను టార్గెట్ చేయడం వెనుక రెండు ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి. మొదటిది, ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అంచనాలను అందుకోవడంలో పోలీసులు విఫలమైతే, ఆ నింద మొత్తం కూటమి ప్రభుత్వంపై పడుతుందనే ఆందోళన. రెండోది, ప్రశ్నించే గొంతుకగా తన 'జనసేన' ఇమేజ్‌ను కాపాడుకుంటూనే, పరిపాలనలో చురుకైన మార్పులు తీసుకురావాలని అధికారులపై ఒత్తిడి పెంచడం అని జనసేన వర్గాలు భావిస్తున్నాయి. కలెక్టర్ల సదస్సులో పవన్ చేసిన వ్యాఖ్యలు ఏపీ రాజకీయాల్లో మరోసారి వేడిని పెంచాయి. తాను కేవలం పంచాయతీరాజ్ మంత్రిని మాత్రమే కాదు, రాష్ట్ర బాధ్యత ఉన్న డిప్యూటీ సీఎంని అనే సంకేతాన్ని ఆయన బలంగా పంపారు. పోలీసు వ్యవస్థలో మార్పు రాకుంటే పవన్ కల్యాణ్ మరింత దూకుడుగా వ్యవహరించే అవకాశం ఉందని తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. అయితే పవన్ కల్యాణ్ సూచనలను హోంమంత్రి పాజిటివ్ గా తీసుకుంటున్నారు. డిప్యూటీ సీఎంగా పవన్ కు అలా సూచించే అధికారం ఉందని అంటున్నారు.

## రామకృష్ణాపురం సర్పంచ్ త్రివేణి రాజు కాంగ్రెస్‌లో చేరిక

పార్టీ బలోపేతానికి కీలక అడుగు



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట :** వీణవంక మండలం రామకృష్ణాపురం గ్రామ సర్పంచ్‌గా ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందిన దూడపాక త్రివేణి రాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. యువజన కాంగ్రెస్ నాయకులు చిన్నాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈ చేరిక జరిగింది. శనివారం ఇల్లందకుంట మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల సన్మాన కార్యక్రమాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి రాజు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ త్రివేణి రాజుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ఈ చేరిక కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణవంక కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని త్రివేణి రాజుకు శు భాకాంక్షలు తెలిపారు

## జమ్మికుంట మండలంలో ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్‌కు ఘన స్వాగతం



**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :**హుజురాబాద్ పట్టణంతో పాటు జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల్లో ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్‌కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంచుకుంటూ, సంచులు పేల్చి ఉత్సాహంగా స్వాగతం తెలిపారు. జమ్మికుంట పట్టణ పరిధిలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్సీ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అక్కడి నుంచి బైక్ ర్యాలీగా ఇల్లందకుంటకు చేరుకున్నారు. ఇల్లందకుంటలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి చిత్రపటాన్ని ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్‌కు అందజేసి వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం ఇల్లందకుంట కళ్యాణ మండపంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు ప్రతి కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి అరికాల వీరేశలింగం, మాజీ ఎంపీటీసీ జైపాల్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, పొన్నగంటి మల్లయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సారంగపాణి, మహిళా కార్యకర్తలు, మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వందో టెస్ట్ కు రెడీ అవుతున్న ఇస్రో

-భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఒకప్పుడు సైకిల్‌పై రాకెట్లను తీసుకెళ్లి ప్రయోగాలను చేపట్టింది. అంతరిక్ష ప్రయోగాల్లో దిగ్గజాలు అయిన రష్యా, అమెరికా లాంటి దేశాలు మన ఇస్రోను అవహేళన చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇపుడు అదే రష్యా, అమెరికా దేశాలకు చెందిన కీలక ఉపగ్రహాలను నింగిలోకి ప్రవేశ పెట్టే స్థాయికి ఇస్రో చేరుకుంది. ఐదేళ్ల క్రితం వరకు చిన్నచిన్న ఉపగ్రహాలను మాత్రమే ప్రయోగించే సామర్థ్యం ఉన్న ఇస్రో, ఇప్పుడు అత్యంత భారీ ఉపగ్రహాలను సైతం అంతరిక్షంలోకి ప్రవేశపెట్టే సామర్థ్యమున్న రాకెట్‌ను తయారు చేసింది. మరి కొన్ని రోజుల్లో ఈ మహా బాహుబలి రాకెట్ ప్రయోగం జరగనుంది. ఇస్రో చేపడుతున్న ప్రయోగాల్లో ఇది నూరవది. ఈ సందర్భంగా అత్యంత భారీ రాకెట్‌ను ప్రయోగించనుంది ఇస్రో.ఇస్రో ప్రస్థానంలో మరో మైలు రాయిని దాటేందుకు కౌంట్ డౌన్ షురూ అయింది.. డిసెంబర్ 24వ తేదీన జరిగే ఒఎం 3 ప్రయోగంతో ఇస్రో సెంచరీ కొట్టనుంది. అమెరికా-భారత్ సంయుక్తంగా చేపడుతున్న ప్రయోగం ఇది. ఇస్రో చేపడుతున్న వందో ప్రయోగమే కాకుండా ఇంకా ఈ లాంచ్ ద్వారా ఇస్రో కొత్త రికార్డు కొట్టబోతోంది. 24వ తేదీన శ్రీహరికోట నుంచి ఈ మెగా బాహుబలి రాకెట్ ప్రయోగం జరగనుంది. ఇస్రో చేపడుతున్న ప్రయోగాల్లో అత్యంత భారీ రాకెట్ మాత్రమే కాదు.. ఇది ఇస్రో చేపడుతున్న ప్రయోగాల్లో ఇది నూరవది.భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో కీలక ప్రయోగానికి సిద్దమైంది. తిరుపతి జిల్లా శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి బ్లూబర్డ్?6 ప్రయోగం జరగనుంది. ఈ ఉపగ్రహాన్ని రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపనున్న బ్లూబర్డ్ శాటిలైట్. భారత్?అమెరికా సంయుక్తంగా ఈ ప్రయోగాన్ని చేపడుతున్నాయి. ఇస్రో రాకెట్ ప్రయోగ తేదీ డిసెంబర్ 24 గా ప్రకటించింది. ఎల్‌వీఎమ్-3ఎం 6 రాకెట్ ప్రయోగానికి చాలా ప్రత్యేకత ఉంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ వద్ద రెండు టన్నుల బరువున్న ఉపగ్రహాలను మాత్రమే నింగిలోకి ప్రవేశ పెట్టగలిగేది. అంతకంటే బరువైన ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపాలంటే ఫ్రెంచ్ గయా, రష్యా లాంటి దేశాల నుంచి ఆదేశాల సహకారంతో ఉపగ్రహాలను ప్రవేశపెట్టేది ఇస్రో.ఇస్రో ఈ పరిస్థితులను అధిగమించింది. సరికొత్త వాహక నౌకను తయారు చేసింది.. 4 టన్నుల బరువు ఉన్న ఉపగ్రహాలను సైతం నింగిలోకి తీసుకెళ్లే సామర్థ్యం కలిగిన రాకెట్ ను తయారు చేసి సక్సెస్ చేసింది. ఈ రాకెట్ ను బాహుబలి రాకెట్ గా పిలిచేవారు. ఇప్పుడు అంతకు మించి అన్నట్లు ఇంకా చెప్పాలంటే బాహుబలి-2 రాకెట్ అన్నట్లుఅప్‌గ్రేడ్ అయ్యింది. 6.5 టన్నుల బరువున్న అమెరికాకు చెందిన బ్లూ బర్డ్ ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశ పెట్టనుంది. ప్రయోగ సమయం 24 ఉదయం 8.50 గంటలకు ఉంటుందని ఇస్రో అధికారికంగా ప్రకటించింది.టెక్సాస్ కేంద్రంగా పనిచేసే ం స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించిన బ్లూబర్డ్ శ్రేణి ఉపగ్రహం ప్రపంచవ్యాప్తంగా నేరుగా మొబైల్ బ్రాడ్ బ్యాండ్ సేవలను మెరుగ్గా అందించేందుకు ఈ బ్లూ బర్డ్ శాటిలైట్‌ను రూపొందించారు. ఈ ఉపగ్రహం హై బ్యాండ్‌విడ్త్ నెట్‌వర్క్ అందించే సామర్థ్యం కలిగి ఉంటుంది. భూమిపై పనిచేస్తున్న మొబైల్ నెట్‌వర్క్ సేవలకు లైసెన్స్ స్పెక్ట్రమ్ ద్వారా అనుసంధానమై సేవలను విస్తరించేలా ఈ వ్యవస్థ పని చేస్తుంది.

# ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ నాలుగవ జిల్లా మహాసభలు

**తరలివచ్చిన ఏన్కూర్ మండల పాత్రికేయులు**

**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**సామాన్యుడు అస్త్రం ఖమ్మం** : ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో శనివారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాలుగవ జిల్లా మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ మహాసభలకు ఏన్కూర్ మండలం నుండి వివిధ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన సుమారు 20 మంది పాత్రికేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చా వేదికలో జిల్లా వ్యాప్తంగా విలేకరులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యలు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులపై ప్రతినిధులు సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా అర్హులైన విలేకరులందరికీ తక్షణమే అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని, జర్నలిస్టుల చిరకాల స్వప్నమైన ఇళ్ల స్థలాల కేటాయింపును త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. వీటితో పాటు పాత్రికేయుల కుటుంబ సభ్యులకు విద్యా సంస్థల ఫీజుల్లో రాయితీ, కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య ఖర్చుల మినహాయింపు వంటి సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. మహాసభల వేదిక నుండి ప్రతినిధులు రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో ఫోన్ ద్వారా మాట్లాడి జర్నలిస్టుల గోడును వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, పాత్రికేయుల సమస్యలు ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని, త్వరలోనే కొత్త అక్రిడిటేషన్ కార్డుల జారీకి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో ఏన్కూర్ మండల విలేకరులతో పాటు జిల్లాలోని వివిధ మండలాల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనగామ అమ్మ క్యాంటీన్ ఆధ్వర్యం మాతా శిశు ఆసుపత్రి వద్ద మహా అన్న సమర్పణ కార్యక్రమశీ

**సామాన్యుడి అస్త్రం జనగామ** కొంతం మాధవ్ కవిత పెళ్లిరోజు సందర్భంగా జనగామ మాతా శిశు ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన మాతృమూర్తులకు మహా అన్న సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించి ఘనంగా పెళ్లి రోజు వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు పెళ్లిరోజు జరుపుకుంటున్న కొంత మాధవ్ కవిత కి జనగామ ఫౌండేషన్ టీం తరఫున శు భాకాంక్షలు తెలియజేశారు ప్రతి ఒక్కరు జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ మీ మీ గ్రామస్థాయి పట్టణ స్థాయిలో నిరాశ్రయులకు



అనాధలకు నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలని ప్రజలు యువత సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్



కొయ్యడ రవి, పండుగ నరేష్, గునుగంటి నర్సింగరావు, వడ్ల ప్రశాంత్, గుడ్ల శ్యామ్, కొయ్యడ విశ్వా తదితరులు పాల్గొన్నారు

# బొమ్మకూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో పోషకాహారోత్సవం కార్యక్రమాశీ

**సామాన్యుడి అస్త్రం జనగామ** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్), బొమ్మకూర్‌లో తల్లిదండ్రుల - %ఉపాధ్యాయ సమావేశంలో భాగంగా పోషకాహారోత్సవం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి దాదాపు 12 మంది విద్యార్థుల తల్లులు తమ పిల్లలకు ఇష్టమైన, పోషక విలువలతో కూడిన వంటకాలతో హాజరై కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెరుగు రామరాజు శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. మన ఇళ్లలో సాధారణంగా లభించే బియ్యం, గోధుమ, మొక్కజొన్న, జొన్న వంటి ధాన్యాలతో పాటు, వివిధ రకాల పండ్లు, ఆకుకూరలు పిల్లల రోజువారి భోజనంలో భాగంగా



చేర్చడం ద్వారా సమతుల్యమైన పౌష్టికాహారం అందించవచ్చని సూచించారు. అలాగే బయట లభించే ఆరోగ్యానికి హానికరమైన ఆహార పదార్థాలకు పిల్లలను దూరంగా ఉంచాలని తల్లిదండ్రులను కోరారు. ఈ సమావేశంలో అంగన్వాడి కార్యకర్త నాగమణి పాల్గొని, పోషకాహారం వలన కలిగే లాభాలు, పిల్లల ఆరోగ్యంపై



దాని ప్రభావం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రుల్లో పోషకాహారం పట్ల అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థుల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు దోహదపడతాయని పాఠశాల సిబ్బంది అభిప్రాయపడ్డారు

# జనగామ అమ్మ క్యాంటీన్ ఆధ్వర్యం జిల్లా ఆస్పత్రి వద్ద మహా అన్న సమర్పణ కార్యక్రమం

**సామాన్యుడి అస్త్రం జనగామ** 16వ వార్డ్ జనగామ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మారబోయిన పాండు యాదవ్ పుట్టినరోజు సందర్భంగా స్నేహితుడు బర్ల ఆంజనేయులు జనగామ జిల్లా ఆస్పత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మాతృమూర్తులకు మహా అన్న సమర్పణ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మారబోయిన పాండు యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జనగామ అమ్మ ఫౌండేషన్ టీం సందర్భం ఏదైనా కానీ భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు సందర్భం ఏదైనా కానీ అనాధలకు నిరుపేద కుటుంబాలకు చేయూత ను అందించాలని అండగా నిలబడాలని సమాజంలో మనలా జీవిస్తున్న మతిస్థిమితం లేని వారికి అనాధలు కు అండగా నిలబడాలని ప్రతి ఒక్కరిని కోరారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు పండుగ నరేష్, బింగి నరసింహులు,బిర్రు ఇస్తారి, పల్లె హరీష్,



గణేష్, ఎండి అప్రోచ్ , గుణగంటి నర్సింగరావు,ఎండి యాకూబ్, కొయ్యడ విశ్వ,గునిగంటి శివకుమార్, గోల్కొండ శ్రీను, పాల్గొన్నారు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాల్లోనే మెరుగైన విద్య లింగాల ఘనపురం మండల ఎంఈఓ విష్ణుమూర్తి

**సామాన్యుడి అస్త్రం జనగామ** విద్యార్థులకు క్రీడా దుస్తులను ఉచితంగా అందచేసిన హెచ్ఎం వెంకటేశ్వర్లు రెడ్డి ప్రభుత్వ పాఠశాల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని లింగాల ఘనపురం మండల ఎంఈఓ విష్ణుమూర్తి అన్నారు. శనివారం జనగామ జిల్లాలోని లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామంలో గల హరిజన కాలనీ పాఠశాల కుందారంలో చదువుతున్న 50 మంది విద్యార్థులకు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యేరువ వెంకటేశ్వర్ రెడ్డి తన స్వంత ఖర్చులతో 18వేల రూపాయల విలువ చేసే క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లింగాల ఘనపురం మండల ఎంఈఓ విష్ణుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందన్నారు. కాంప్లెక్స్ హెచ్ఎం రవీందర్ మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే జీవితంలో సాధించలేనిది ఏది ఉండదని చెప్పారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జడ్పిహెచ్ఎస్) హెచ్ఎం రవి శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు ధృడ సంకల్పం తో భవిష్యత్తును తీర్చిదిద్దుకునే అవకాశం ప్రభుత్వ పాఠశాలలో జరుగుతుందన్నారు. సిపిఎస్ హెచ్ఎం మంజుల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలకు



ధీటుగా విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తుందన్నారు. హెచ్ఎం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి క్రమశిక్షణ కలిగి, విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో రాణించి, భవిష్యత్లో తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిపిసి చైర్మన్ పార్వతి, ఉపాధ్యాయులు అనురాధ, వసుంధర, సంపూర్ణ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్రిస్మస్, సంక్రాంతి కానుకగా మహిళలకు కంబాల పట్టు చీరలు పంపిణీ....

**500 మంది మహిళలకు చీరలు పంపిణీ**

**సామాన్యుడి అస్త్రం తూర్పుగోదావరి** : రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం కణుపూర్, రాజవరం గ్రామాలలో క్రిస్మస్, సంక్రాతి సందర్భంగా దళిత క్రైస్తవ, హిందూ, ముస్లిం మహిళలకుబి లి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారు శుక్రవారం రాత్రి పట్టు చీరలను పంపిణీ చేసారు. లి తొలిత కణుపూర్ గ్రామంలోని అంబేద్కర్ కాలనీ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి కంబాల శ్రీనివాసరావు, నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. లి అంబేద్కర్ కాలనీలో 88 మంది దళిత క్రైస్తవ, మహిళలకు పట్టు చీరలు పంపిణీ చేసారు. అనంతరం మాదిగ పేటలోని బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అక్కడ 62 మందికి మహిళలకు పట్టు చీరలు పంపిణీ చేసారు. లి అనంతరం రాజవరం గ్రామాన్ని సందర్శించారు. అక్కడి మహిళలు అడుగడుగునా పూలు జల్లుతూ ఘన స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు. లి ఆంజనేయ స్వామి సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో 350 మంది మహిళలకు కంబాల శ్రీనివాసరావు గారు ఉచితంగా పట్టు చీరలు పంపిణీ చేశారు. లి ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, గ్రామస్తులు, యువత, మహిళలు పాల్గొన్నారు..



## హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో అతిథి భోజనం

**సామాన్యుడి అస్త్రం జనగామ** నర్మెట మండలం హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఈరోజు అతిథి భోజనం విద్యార్థులకు ఏర్పాటు చేశారు.గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి సాఫ్ట్వేర్ ఉద్యోగి దూసరి పవన్ కుమార్, అశ్విని దంపతులు తమ మొదటి వివాహ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు చికెన్ స్వీట్స్ తో విందు భోజనాన్ని విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ మాట్లాడుతూ దాతలు ఏదైనా మనకు మంచి అనిపించేటప్పుడు ఊరిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంలో అతిథి భోజనం ఏర్పాటు చేయాలని, బంధుమిత్రులకు పెట్టడం వల్ల వచ్చే తృప్తి వంద మంది పేద విద్యార్థులకు పెట్టడం వల్ల వచ్చే తృప్తి తక్కువేం కాదని అన్నారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ దూసరి కీర్తన, ఉపాధ్యాయులు పి.విద్యావతి,టీ. మరియమ్మ అంగన్వాడి టీచర్లు మమత ,సంధ్య ఆయాలు అనిత ,స్వప్న, ఐలమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## టీఆర్పీ పార్టీ నార్త్ తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్ గా

**: కాసోజు బ్రహ్మచారి**

**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ: తెలంగాణ రాజ్యాధికార పార్టీ సోషల్ మీడియా నార్త్ తెలంగాణ కన్వీనర్ నాకు కాసోజు బ్రహ్మచారి గా బాధ్యతలు అప్పగించిన టీఆర్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న కి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరిశంకర్ గౌడ్, మదం రజినీ కుమార్, మరియు సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ ఆకుల మనోజ్ , సౌత్ సోషల్ మీడియా కన్వీనర్ మార్త శ్రీనివాస్ కు మరియు పార్టీ కార్యవర్గ సభ్యులకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు...నాకు అప్పగించిన ఈ బాధ్యత పట్ల పూర్తి నిబద్ధతతో నిజాయితీగా పని చేస్తానని,నా తోటి సోషల్ మీడియా మిత్రులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పార్టీని,పార్టీ భావజాలాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను.



## జనగామ అమ్మ క్యాంటీన్ ఆధ్వర్యం జిల్లా ఆస్పత్రి వద్ద మహా అన్న సమర్పణ కార్యక్రమం

**సామాన్యుడి అస్త్రం జనగామ** 16వ వార్డ్ జనగామ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మారబోయిన పాండు యాదవ్ పుట్టినరోజు సందర్భంగా స్నేహితుడు బర్ల ఆంజనేయులు జనగామ జిల్లా ఆస్పత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మాతృమూర్తులకు మహా అన్న సమర్పణ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మారబోయిన పాండు యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జనగామ అమ్మ ఫౌండేషన్ టీం సందర్భం ఏదైనా కానీ భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు సందర్భం ఏదైనా కానీ మీ మీ గ్రామస్థాయి పట్టణ స్థాయిలో నిరాశ్రయులకు అనాధలకు నిరుపేద కుటుంబాలకు చేయూత ను అందించాలని అండగా నిలబడాలని సమాజంలో మనలా జీవిస్తున్న మతిస్థిమితం లేని వారికి అనాధలు కు అండగా నిలబడాలని ప్రతి ఒక్కరిని కోరారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు పండుగ నరేష్, బింగి నరసింహులు,బిర్రు ఇస్తారి, పల్లె హరీష్, గణేష్, ఎండి అప్రోచ్ , గుణగంటి నర్సింగరావు,ఎండి యాకూబ్, కొయ్యడ విశ్వ,గునిగంటి శివకుమార్,గోల్కొండ శ్రీను, పాల్గొన్నారు పాల్గొన్నారు



# గులాబీ కార్యవర్గ సమావేశానికి అంతా రెడీ

**హైదరాబాద్ :** కాంగ్రెస్ పాలనకు రెండేళ్లు పూర్తవుతున్నాయి. కాంగ్రెస్ పాలన తీరుపైన, ప్రజా సమస్యలపైన బీఆర్ఎస్ క్షేత్ర స్థాయిలో పోరాటాలు చేస్తున్నా, ఆ పార్టీ అధినేత కేసీఆర్ మాత్రం రాజకీయ మౌనం పాటిస్తున్నారు. అయితే ఈ నెల 21వ తేదీన జరిగే బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గం, ఎల్పీ, పార్లమెంట్ సభ్యుల సమావేశంతో కేసీఆర్ రాజకీయ మౌనం విరమిస్తారన్న ప్రచారం గులాబీ పార్టీలో సాగుతోంది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను కేసీఆర్ ప్రకటించే అవకాశం ఉన్నట్లు కారు పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే ఈ సమావేశంలో ఏం జరగనుందో ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.మరో జల ఉద్యమానికి కేసీఆర్ శ్రీకారం చుట్టనున్నారా..?ఈ నెల 21వ తేదీన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరగనుంది. ఇందులో పార్టీ కార్యవర్గ సభ్యులతోపాటు, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొననున్నారు. గులాబీ బాస్ కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో రెండేళ్ల కాంగ్రెస్ పాలన తీరు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు తీరుతెన్నులపైన ప్రధానంగా చర్చ జరగనుంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాలు, సర్పంచ్ ఎన్నికల ఫలితాల పైన సమీక్ష జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీంతో పాటు ప్రధానంగా నదీ జలాల అంశాలపై ఓ కార్యాచరణకు కేసీఆర్ శ్రీకారం చుట్టనున్నట్లు తెలంగాణ భవన్ వర్గాలు చెబుతున్నాయి.



**1. కృష్ణా జలాల వివాదం – కార్యాచరణ**

కృష్ణా నదీ జలాల నిర్వహణను కు తెలంగాణ ప్రభుత్వం అప్పగించిందని, రాష్ట్ర ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి తాకట్టు పెట్టిందని గులాబీ బాస్ కేసీఆర్ చెబుతున్నట్లు పార్టీ ముఖ్య నేతలు అంటున్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్న వ్యూహంతో కేసీఆర్ ఉన్నట్లు తెలుస్తోంది.

**2. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు జాప్యంపై సర్కార్‌పై ఒత్తిడి**

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు దాదాపు 90 శాతం పూర్తి చేసినట్లు గులాబీ నేతలు చెబుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు వరప్రదాయిని అయిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల్లో జాప్యం జరుగుతుందన్నది బీఆర్ఎస్ నేతల ఆరోపణ. పది శాతం పనులను పూర్తి చేస్తే ఆ క్రెడిట్ కేసీఆర్‌కు దక్కుతుందన్న కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తోందన్నది బీఆర్ఎస్ లీడర్ల వాదన. దీంతో పాటు ఈ ప్రాజెక్టు కింద గత బీఆర్ఎస్ ప్రభుత్వం 90 ృఓఅల కేటాయింపుల కోసం పోరాడితే, ప్రస్తుత ప్రభుత్వం కేవలం 45 ృఓఅలకే అంగీకరించిందని విమర్శిస్తున్నారు. ఈ నిర్ణయం తెలంగాణకు తీవ్రంగా అన్యాయం చేసే చర్యగా అభివర్ణిస్తున్నారు. ఈ అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్న యోచనలో కేసీఆర్ ఉన్నట్లు ఆయనకు సన్నిహితంగా ఉండే నేతలు చెబుతున్నారు.

3. నల్లమల సాగర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా గళం


ఇటీవలే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెరపైకి తెచ్చిన పోలవరం – నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై కేసీఆర్ సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌కు మళ్లించే ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు, ముఖ్యంగా దక్షిణ తెలంగాణకు అన్యాయం జరుగుతుందన్నది కేసీఆర్ భావన. దీనిని అడ్డుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడుతూ, న్యాయపోరాటంతో పాటు ప్రత్యక్ష పోరాటాలకు కూడా పిలుపునిచ్చే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.

**భారీ బహిరంగ సభ, క్షేత్ర స్థాయి కార్యాచరణకు పిలుపు**

నదీ జలాల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను పెద్ద ఎత్తున ప్రజల ముందు పెట్టాలన్న ఆలోచనలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఉన్నట్లు నేతలు చెబుతున్నారు. ఇందుకు అనుగుణంగా "తెలంగాణ సమాజం మళ్లీ మేల్కొనాలి" అనే నినాదంతో మరోసారి జల ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలుస్తోంది. గత కొద్ది రోజులుగా ఈ అంశాలపై కేటీఆర్, హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి వంటి నేతలతో ఫాం హౌస్‌లో చర్చిస్తున్నట్లు సమాచారం. ప్రజా ఉద్యమంగా దీన్ని తీసుకెళ్లడం ద్వారా తెలంగాణ ప్రజల్లో మరోసారి చైతన్యం వస్తుందని, దీంతో పాటు గత కొద్ది కాలంగా స్తబ్ధుగా ఉన్న పార్టీ శ్రేణుల్లో మునుపటి ఉత్సాహం వస్తుందన్న ఆలోచనలో కేసీఆర్ ఉన్నట్లు తెలుస్తోంది.అయితే ఈ అంశాలపై మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ బహిరంగ సభ పెట్టే యోచనలో ఉన్నట్లు సమాచారం. అదే రీతిలో నల్గొండలో కూడా బహిరంగ సభ పెడితే ఎలా ఉంటుందన్న చర్చ సాగినట్లు నేతలు చెబుతున్నారు. జిల్లాల వారీగా పర్యటనలు చేపట్టాలా, లేదా భారీ బహిరంగ సభ నిర్వహించాలా అన్న చర్చ ప్రస్తుతం సాగుతోంది. అవసరమైతే ఢిల్లీలో తెలంగాణ నీటి వాటా కోసం నిరసన కార్యక్రమాలు కూడా చేపట్టాలన్న దిశగా ఆలోచనలు సాగుతున్నట్లు సమాచారం. అయితే దీనిపై ఈ నెల 21వ తేదీన జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గులాబీ బాస్ కేసీఆర్ పూర్తి స్పష్టత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది

# బీజేపీలో చేరిన సీనియర్ నటి ఆమని

ఎటాలీవుడ్ సీనియర్ నటి ఆమని రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించింది. శనివారం ఆమె అధికారికంగా భారతీయ జనతా పార్టీ లో చేరింది. హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సమక్షంలో ఆమని బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. రాంచందర్ రావు ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆమనీతో పాటు ప్రముఖ సినీ మేకప్ ఆర్టిస్ట్ శోభలత కూడా ఇదే వేదికపై కాషాయ గూటికి చేరారు. పార్టీలో చేరిన తర్వాత ఆమని మీడియాతో మాట్లాడుతూ.. తన మనసులోని మాటను పంచుకున్నారు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా గర్వించదగ్గ స్థాయికి చేరుకుంది. భారతీయురాలిగా గర్వపడేలా చేసిన ఆయన అడుగుజాడల్లో



నడవాలని నిర్ణయించుకున్నాను అని ఆమని తెలిపారు. మోదీ ప్రభుత్వం సనాతన ధర్మ పరిరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయని ఆమె పేర్కొన్నారు. పదవుల కోసం కాకుండా, కేవలం సామాన్య ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు స్పష్టం చేశారు. 1992లో 'జంబలకిడిపంబ' సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేసిన ఆమని, ఆ తర్వాత తెలుగు చిత్రసీమలో అగ్ర నటిగా ఎదిగారు. 'శుభలగ్నం', 'మావిచిగురు', 'శుభ సంకల్పం' వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఈ నటి 'మిస్టర్ పెళ్లాం' చిత్రంలో ఆమె నటనకు గాను ప్రతిష్టాత్మక నంది అవార్డు లభించింది.

# జిల్లాలో కాంగ్రెస్ పార్టీ 66%.సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకుంది

**పార్టీపై అబాండాలు వేయడం మానండి .**

**వనపర్తి :** గతంలో మీరు చేసిన అవినీతిపై చర్చకు సిద్ధమా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు.విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు. మాజీ కౌన్సిలర్ సత్యమ్మ శరవంద టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్వారపోగు వెంకటేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరి ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ మాజీ కౌన్సిలర్ గంధం కృష్ణ బాబు ఈరపోగు శ్రీనివాసులు ఆర్ పి కిరణ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మొన్న జరిగినటువంటి మూడో విడతల గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 66% కైవసం చేసుకుంది అది తట్టుకోలేని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తమ భుజాలను తామే తరుముకుంటూ శభాష్ అనుకుంటున్నారు తమ పార్టీ ఆ విధంగా సంతృప్తి పడితే మాకు అభ్యంతరం ఏం లేదు అదేవిధంగా మీ కార్యకర్తలను మీ నాయకులను ఇలా ప్రోత్సహించుకుంటే మాకు అభ్యంతరం లేదు మీ పార్టీ బతకాలి కనుక మీరు ఆ విధంగా మాట్లాడుకుంటే మాకు అభ్యంతరం ఏం లేదు ప్రెస్ మీట్ పెట్టుకోకపోతే ఊరేగండి.మీ కార్యకర్తలను సంతృప్తి పరచడానికి ప్రెస్ మీట్ లు పెట్టుకోండి మాకీ మాభ్యంతరం లేదు కానీ కాంగ్రెస్ పార్టీ పైన అబండాలు వేసి అబద్దాలకు మీకు డాక్టరేట్ ఇచ్చిన తక్కువే మీరు ఏదో సాధించారని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు బూటక హామీలు ఇవ్వడంలో టిఆర్ఎస్ డాక్టర్ పొందింది మేము ఇచ్చిన ఆర్ గ్యారెంటీ ల గురించి మా నాయకులు ప్రతి వేదిక పైన చెబుతున్నారు మీరు అది గమనిస్తా లేరు కెసిఆర్ కంటి వెలుగు అద్దాలు పెట్టుకుని తిరిగే మీరు ఆ అద్దాలు తొలగిస్తే మేము ఏం చేస్తున్నామనేది కనిపిస్తాది ఆరు గ్యారెంటీలలో రైతు రుణమాఫీ 200 ఉచిత కరెంటు 500 కే గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత బస్సు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు కెసిఆర్ కుటుంబం తినే సన్న బియ్యం పేద ప్రజలకు అందిస్తున్నాము ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ఇస్తున్నాము కెసిఆర్ కంటి వెలుగు అద్దాలను తొలగించి చూస్తే అన్ని కనిపిస్తాయి మా నాయకుడు ఇవ్వని గ్యారంటీలు కూడా ప్రతి వేదిక పైన చెబుతున్నాడు మహిళలకు 2500 వృద్ధాప్య పెన్షన్లు పెంచవలసి ఉందని అదేవిధంగా తులం బంగారు ఇంకా ఇవ్వనివి ప్రజా వేదికల్లో మా వనపర్తి శాసనసభ్యులు



ప్రదేపదే చెబుతున్నాడు అది అతి త్వరలోనే మా ప్రభుత్వం నెరవేరుస్తుంది మీరు గతంలో పార్లమెంటులో 1200 మంది ఉద్యమకారులు బని దానం చేసుకున్నారని పవిత్రమైన పార్లమెంటులో చెప్పారు. మీరు ఎంతమంది అమరులకు మీరు చెప్పిన పథకాన్ని అందించారు 1200 మంది అని చెప్పి కేవలం 420 మందికి మాత్రమే లబ్ధి చేకూర్చారు మిగతా 800 మంది ఎక్కడికి పోయారు మీ ప్రభుత్వం ఉన్నప్పుడు మీరు కేసీఆర్ ఇచ్చిన హామీలు కొన్ని వందల హామీలు ఉన్నాయి అందులో 10 సంవత్సరాలలో 10% కూడా పూర్తి కాలేదు.అరే కృష్ణ నాయక్ నీవు గతంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతానని రేవంత్ అన్న ఇంటి దగ్గరికి వెళ్లి అక్కడ కూర్చొని డబ్బులు డిమాండ్ చేసింది నిజం కాదా ఆరోజు కాంగ్రెస్ నాయకుడితో జనాలను తీసుకురావడానికి డబ్బులు ఖర్చయితావని మా కాంగ్రెస్ నాయకులతో డబ్బులు తీసుకెళ్లింది నిజం కాదా నీవు నీతులు చెప్తున్నావా డబ్బుకు ఎంతకైనా దిగజారే మనస్తత్వం నీది.నీవు ఉన్నది టిఆర్ఎస్ పార్టీలో మా పార్టీలో ఉండే సీనియర్ నాయకుడు నీతో ఎందుకు రంకు కొనసాగిస్తున్నావు నీకు సిగ్గు శరం లజ్జ ఒకటైన వీటిలో ఏ ఒక్కటైనా నీకు ఉందా నీలాంటి వెధవ నాయకులు గుట్టను చూసి మొరుగుతే గుట్ట కదలదు గుట్టకు ఏం కాదు కుక్కకు గుద దిగుతది.అయ్యా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీవు గతంలో మున్సిపల్ చైర్మన్ గా ఉన్నావు ఆనాడు నీవు పారిశుద్ధ్య కార్మికులకు మూడు నాలుగు నెలలకు ఒకసారి జీతాలు ఇచ్చే వాడివి ఆ విషయం ఒకసారి నీవు గుర్తించుకో నీకు నీతులు వల్లించడం తప్ప నీతులు పాటించడం నీకు రాదు నిన్ను నమ్మి మీ నాయకుడు జిల్లా అధ్యక్షుడు పదవి మున్సిపల్ చైర్మన్ పదవి నీకు ఇస్తే నీవు అధ్యక్షునిగా ఉన్న నాలుగు నియోజకవర్గాలలో టిఆర్ఎస్ తన ఉనికి కోల్పోయిన నైతిక బాధ్యత వహించని నీవు నీతులు వల్లిస్తున్నావు నిన్ను నమ్మి మీ నాయకుడు నీకు ఎన్నికల బాధ్యతలు ఇస్తే నీకు ఇచ్చిన మద్యం కాటన్లు ఇతరులకు అమ్ముకునేది నిజం కాదా ఆ విషయం తెలిసి మీ నాయకుడు మీ చైర్మన్ పదవికి వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేయించింది నిజం కాదా వనపర్తి మున్సిపాలిటీలో నీ అవినీతి ఎంత గొప్పది అంటే మున్సిపల్ పార్క్ స్థలం కూడా కబ్జా చేసి ఇల్లు కట్టింది నిజం కాదా పారిశుద్ధ కార్మికురాలిగా మీ చెల్లెలు పేరు పెట్టి ఆమె జీతాన్ని కాల్ చేసింది నిజం కాదా పేదవాళ్లతో రాజీవ్ చౌక్ లో డబ్బాలు వేయిస్తానని వీధి వ్యాపారులతో ఒక మనిషికి 50 వేల రూపాయలు తీసుకొని కాల్ చేసింది నిజం కాదా ఒక ఫంక్షన్ హాల్ యజమానితో 24 లక్షల రూపాయలు పర్మిషన్ పేరిట తీసుకొని ఆన్లైన్లో డమ్మీ ఎంట్రీ చూయించి మొత్తం రూపాయలు కాల్ చేసింది నిజం కాదా నీ బాగోతం నీ వైస్ చైర్మన్ బాగోతం ఎంత గొప్పది అంటే ఆఖరికి కుక్కల పేరు మీనా పందుల పేరు మీద చికెన్ వ్యర్థ పదార్థాల పైన మీరు తిన్న చికెన్ వేస్ట్ డబ్బులు కుక్కలు మరియు పందులు చికెన్ వేస్ట్ కంటే మీ జీవితాలు వేస్టు.మీరు మున్సిపాలిలో చేసిన అవినీతి వనపర్తి మున్సిపాలిటీలో ఏ గోడ నైనా అడుగుతే చెబుతుంది మరోసారి చెబుతున్న మీ బతుకులు కుక్కల కన్నా పందుల కన్నా చికెన్ వేస్టేజ్ కన్నా మీ బతుకులు వేస్ట్. దమ్ముంటే మా ఎమ్మెల్యే మెగా రెడ్డి గతంలోనే అభివృద్ధి పైన శ్వేత పత్రం విడుదల చేసి మిమ్మల్ని మీ నాయకులని చర్చలకు రమ్మని పిలచడం జరిగింది అయినా మీరు చర్చకు రాకుండా తోక ముడిచారు ఇప్పటికైనా మీకు దమ్ముంటే రాజీవ్ కి వస్తారా రాజా బంగ్లా ముందరికి వస్తారా మీరే చెప్పండి మీ మాజీ మంత్రి ని తీసుకువచ్చి శ్వేతా ప్రజల ముందు శ్వేత పత్రం విడుదల చేద్దాం 10 సంవత్సరాల మీ చేసిన అభివృద్ధి పైన మా ఎమ్మెల్యే మెగా రెడ్డి చేసిన రెండేళ్ల అభివృద్ధి పైన చర్చకు సిద్ధంగా ఉన్నారా.

## మీర్ పేట మర్డర్ కేసులో కొత్త ట్విస్టులు

**హైదరాబాద్ :** మీర్పేట్‌లో ఈఏడాది జనవరిలో జరిగిన హత్య గతంలో ఎన్నడూ లేనంతగా టెర్రర్ పుట్టించింది. హత్య కేసులలో మీర్పేట్ కుక్కర్ హత్య వేరు అనేంతలా అత్యంత దారుణంగా భార్యను చంపిన తీరు, తెలుగు రాష్ట్రాల్లో ప్రతీ ఒక్కరూ ఉలిక్కిపడేలా చేసింది. మాజీ ఆర్మీ ఉద్యోగి పుట్టా గురుమూర్తి , తన భార్య మాధవిని పక్కా ప్లాన్ తో హత్య చేయడమేకాదు, ఏకంగా పోలీసులకు సవాలు విసిరేలా ఆధారా?లు సైతం మాయం చేసిన తీరు క్రైమ్ కేసులు చేధించిన ఉద్దండులకే మతిపోయేలా చేసింది. ఇంతలా సంచలనం సృష్టించిన మీర్పేట్ గురుమూర్తి కేసులో తా?జాగా ఊహించని ట్విస్ట్ వెలుగు చూసింది.భార్యను దారుణంగా చంపడానికి భార్య, భర్తల మధ్య గొడవలు, మనస్పర్ధలు, పుట్టింటికి వెళుతుందనే ఆగ్రహం, ఇలా ఇవన్నీ కారణాలని ఇప్పటి వరకూ అంతా అనుకున్నారు. కానీ వీటిని మించిన ప్రేమాయణం, మరదలితో సాగించిన అక్రమసంబధమే కారణమనే వార్తలు తాజాగా సోషల్ మీడియాలో, కొన్ని మీడియా ఛానల్లలో చక్కర్లు కొడుతున్నాయి.నిందితుడు పుట్టా గురుమూర్తి , తన మరదలితో గత కొంత కాలంగా అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడని, ఈ విషయం భార్య మాధవికి తెలియడంతో నిలదీసిందని, ఇదే విషయాన్ని ఇంట్లో తల్లిదండ్రులతో చెప్పడంతో గురుమూర్తిని హెచ్చరించారని మీడియాలో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఊరు పెద్దల్లో పంచాయితీ పెట్టినా గురుమూర్తి తీరు మారలేదనే, మరదలి కోసమే భార్యను కిరాతకంగా చంపాడనే వార్తలు , వీడియో కథనాలు మీడియాలో సంచలనంగా మారాయి. ఇంట్లో ఎవరూ చెప్పినా వినకుండా మరదలితో ప్రేమాయణం కొనసాగిస్తున్న గురుమూర్తికి , ఇదే విషయంపై తరుచూ భార్య మాధవితో గొడవలు పడేవాడని, మరదలితో ప్రేమాయణం ఇంట్లో అందరికీ చెప్పి తనను అల్లరి చేస్తోందని భార్య మాధవిపై కక్ష పెంచుకుని అత్యంత దారుణంగా చంపాడనే ట్విస్ట్ పెను దుమారం రేపుతోంది.అయితే ఈ వార్తలను మీర్పేట్ పోలీసులు ఖండిస్తున్నారు. ఏడాది జనవరి నెలలో సంక్రాంతి సెలవులకు పిల్లలను బంధువుల ఇంటికి పంపి,. ఇంట్లో పిల్లలు లేని సమయంలో కావాలనే భార్య మాధవితో గొడవడి,గొంతు నులిమి ఆమె ప్రాణాలు తీసిన విషయం తెలిసిందే. ఆధారాలు దొరకకుండా మాయం చేసేందుకు భార్య శరీరాన్ని ముక్కలుగా కట్ చేసి , కుక్కర్ లో ఉడబెట్టాడు.ఇలా ఎముకలను సైతం గ్రైండర్ చేసి, సమీపంలోని చెరువులో కలిపేశాడు. దుర్వాసన రాకుండా రూమ్ స్ప్రే కొట్టి, ఏం తెలియనట్లుగా సైలెంట్ అయ్యాడు.అమ్మ ఏమైయ్యిందని అడుగుతున్న పిల్లలకు కట్టుకథలు చెప్పాడు. మాధవి తల్లిదండ్రులకు అనుమానం రావడంతో మీర్పేట్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఒళ్లు గగుర్పొడిచే సీన్ బయటపడింది.

**చట్టపరంగా చర్యలు తీసుకుంటాం: మీర్పేట్ పోలీస్టేషన్**

ఎలక్ట్రానిక్ మీడియా, పాత్రికేయ, మీడియా మిత్రులకు ఓ విన్నపము ఏంటంటే.. గురుమూర్తికేసుకు సంబంధించిన విషయంలో పలు మీడియాలలో వస్తున్న కథనాలకుకు సంబంధించిన విషయం పూర్తిగా అవాస్తవమైనది. గురుమూర్తి కేసు హానరబుల్ కోర్టులో ట్రైల్ అవుతున్నది. ఈ సమయంలో ఇలాంటి అవాస్తవమైన విషయాలను ప్రచారములోకి తీసుకురావడం వల్ల బాధితురాలు కుటుంబం చాలా ఆవేదనకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. దయచేసి గురుమూర్తి కేసులో తాజా?గా మీడియాలో వస్తున్న ప్రచారాలను నమ్మవద్దు. అలాగే మీడియాలో వాటిని వేయవద్దు. అలా తప్పుడు ప్రచారం ప్రసారం లేదా ప్రచురించడం చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

## శనీ, మంగళవారాల్లో సైబర్ క్రైమ్స్ పై అవగాహన

## హైదరాబాద్ సీపీ సజ్జనార్

**హైదరాబాద్ :** ప్రతీ శని, మంగళ వారాల్లో.. సిటీ లోని కాలనీల్లో సైబర్ క్రైమ్స్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని సీపీ సజ్జనార్ అన్నారు. అవగాహన తోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చు. హైదరాబాద్ నగరంలో రోజుకు కోటి రూపాయల సైబర్ మోసం జరుగుతోంది. సైబర్ క్రైమ్స్ పెద్ద సవాల్ గా మారింది. భయాన్ని, ఆశ ను టార్గెట్ గా చేసుకుంటారు సైబర్ నేరగాళ్లు. డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ కేసులు ఇటీవల ఎక్కువయ్యాయి. ఎలాంటి అనుమానిత కాల్స్ వచ్చినా పోలీసులకు సమాచారం ఇవ్వండి.. లేదా 1930 కి కాల్ చేయండని అన్నారు. ఏపీకే ఫైల్స్ విషయంలో అప్రమత్తంగా ఉండండి. క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండుగలను టార్గెట్ చేస్తుంటారు సైబర్ నేరగాళ్లు. గిఫ్ట్ లు, కూపన్లు, వోచర్లు, ఫెస్టివల్ ఆఫర్లు అంటూ ట్రాప్ చేసేందుకు ప్రయత్నిస్తుంటారు.. అప్రమత్తంగా ఉండండని అన్నారు.

## పార్టీని సంస్థాగంతగా

## బలోపేతం చేసేందుకు కెసిఆర్ ప్రణాళికలు

**హైదరాబాద్ :** మాజీ సిఎం కెసిఆర్ నదుల అనుసంధానం పేరుతో ఎపి జలదోపిడీకి కేంద్రం సహకరిస్తోందని ఆరోపణ చేశారు. తెలంగాణ నుంచి 8 మంది బిజెపి ఎంపిలు ఉన్నా.. నోరు మెదపడం లేదన్నారు. కాంగ్రెస్, బిజెపిని సమాజం ముందు దోషిగా బిఆర్ఎస్ నిలబెడతామన్నారు. బిఆర్ఎస్ ప్రక్షాలళన పైనా కెసిఆర్ ఫోకస్ పెట్టారు. పార్టీని సంస్థాగంతగా బలోపేతం చేసేందుకు కెసిఆర్ ప్రణాళికలు వేయనున్నారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ నుంచి హైదరాబాద్ కు రానున్నారు. ఆదివారం మధ్యాహ్నం బిఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరగనుంది. నదీ జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై కెసిఆర్ సమరశంఖం పూరించనున్నారు. మరో ప్రజా ఉద్యమంపై కెసిఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. ఈ నెల 27 లేదా 28న పాలమూరు జిల్లాలో కెసిఆర్ పర్యటన చేయను న్నారు. నదీ జలాల పరిరక్షణ లక్ష్యంగా కెసిఆర్ బహిరంగ సభ నిర్వహించనున్నారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులో 45 టిఎంసిలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందని బిఆర్ఎస్ తెలిపింది.

## శ్రీ వాసవి సేవా సమితి

## నూతన సంవత్సర క్యాలెండర్ను


## ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి :** పూరిశెట్టి సురేష్ శ్రీ వాసవి సేవాసమితి జాతీయ అధ్యక్షులు.శనివారం రోజు మధ్యాహ్నంవనపర్తి జిల్లా, కలెక్టర్ ఛాంబర్ లో శ్రీ వాసవి సేవా సమితి క్యాలెండర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ గారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాలెండర్ మల్టీ కలర్ లో మంచిగా ముద్రించినందుకు శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి ని అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వాసవి సేవా సమితి చేపట్టే కార్యక్రమాలు ఎంతో బాగున్నాయని వారు చేసే సేవా కార్యక్రమాల్లో నేను కూడా పాలుపంచుకుంటానని నా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు భానూరు నాగేంద్రం మారం బాలీశ్వరయ్య పూరి బాలరాజు స్వామి నీలేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు

**పేద ప్రజల నోటికాడ ముద్దను లాగేయడమే బి జే పి ప్రభుత్వ అంతిమ లక్ష్యం : కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**

**సికింద్రాబాద్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (యంజీ నరేగా) పథకాన్ని రద్దు చేసి వీబీ – జీ – రామ్ – జీ పేరుతో బిల్లును లోక్ సభ లో మందబలం ఉందనే ఉద్దేశంతో బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదింంప చేసుకున్న తీరుకు,ఈ పథకంలో గాంధీజీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ టిపిసిసి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ ఓఉ రోడ్ లోని గాంధీజీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు .ఈ ధర్నాలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ధర్నా ను ఉద్దేశించి ఎమ్మెల్యే శ్రీగణేష్ మీడియాతో మాట్లాడుతూ ?? జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేద ప్రజల నోటికాడ ముద్దను లాగేయడమే బి జే పి ప్రభుత్వ అంతిమ లక్ష్యం . బిల్లు కేవలం పేరు మార్పు కోసం చేసింది కాదు . బి జే పి ప్రభుత్వం దేవుళ్ళ పేరుతో పథకాలు తీసుకొస్తూ,చేసేవి మాత్రం దెయ్యాల పనులు. బి జే పి ప్రభుత్వం పథకాలలో గాంధీ, నెహ్రూ ల పేర్లు మార్చగలరేమో గానీ, ప్రజల హృదయాల్లో నుంచి వారిని వేరు చేయలేరు. ఈ కొత్త చట్టం ద్వారా రాష్ట్రాల, స్థానిక సంస్థల హక్కులను హరించడమే బి జే పి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం . గతంలో కేంద్రం 90%,రాష్ట్రాలు 10% నిధులు భరిస్తే ఈ కొత్త చట్టం ప్రకారం రాష్ట్రాలు 40% భరించాల్సి వస్తుంది. తక్షణమే ఈ బిల్లును వెనక్కి తీసుకుని పాత పథకాన్ని, మహాత్మా గాంధీ గారి పేరుతోనే కొనసాగించాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షుల వారితో పాటు గౌరవ మంత్రులు, సహచర ఎమ్మెల్యేలు,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నెల తిరక్కుండానే ఓటీటీలోకి ‘ఆంధ్ర కింగ్ తాలూకా’..

రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం ‘ఆంధ్ర కింగ్ తాలూకా’ తెలుగు సినీ అభిమాని కథగా నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమా విడుదలై నెల కూడా తిరక్కుండానే ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో డిసెంబర్ 25 నుంచి తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. విషయాన్ని తెలుపుతూ నెట్‌ఫ్లిక్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. మహేశ్‌బాబు.పి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కన్నడ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. సూర్య(ఉపేంద్ర) పేరుమోసిన సూపర్‌స్టార్. అశేషమైన అభిమానుల అతని సొంతం. అయితే.. తనకు బ్యాడ్ పిరియడ్ నడుస్తూ ఉంటుంది. విడుదలైన సినిమాలన్నీ ఫ్లాపులవుతుంటాయి. ఈ క్రమంలో సూర్య వందవ చిత్రం షూటింగ్ మధ్యలోనే ఆగిపోతుంది. చిత్రాన్ని నిర్మించలేనని నిర్మాత చేతులెత్తేస్తాడు. ఓ మూడు కోట్లు ఉంటే సినిమా పూర్తవుతుంది. ఆ మూడు కోట్ల కోసం సూర్య ప్రయత్నాలు మొదలుపెడతాడు. ఈ క్రమంలో ఓ నిర్మాతను డబ్బు అడుగుతాడు. అతను తన కొడుకు హీరోగా పరిచయం అవుతున్న సినిమాలో తండ్రి పాత్ర వేస్తే డబ్బు సర్దుతానంటాడు. ఎన్ని ప్రయత్నాలు చేసినా డబ్బు సమకూరకపోవడంతో చివరికి ఆ నిర్మాత పెట్టిన షరతుకి ఓకే చెప్పాలనుకుంటాడు. తన నిర్ణయాన్ని ఆ నిర్మాతకు చెప్పేలోపే సూర్య అకౌంట్‌లో మూడు కోట్లు పడతాయి. ఆ డబ్బు ఎవరు వేశారో సూర్యకు అర్థం కాదు. రాజమండ్రి దగ్గర్లోని ఓ పల్లెటూరి కుర్రాడు ఆ మూడు కోట్లు వేశాడని తెలిసి సూర్య షాక్ అవుతాడు. అతను తన అభిమాని తెలుసుకున్న సూర్య.. అతన్ని కలవాలని బయలు దేరతాడు? మరి సూర్య అభిమానిని కలిశాడా? ఓ పల్లెటూరి కుర్రాడికి ఈ మూడు కోట్లు ఎలా వచ్చాయి? అసలు ఆ కుర్రాడెవరు? అతని కథేంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే అసలు కథ.

## మట్టి మనుషుల కథతో ‘దండోరా’.. ఆకట్టుకుంటున్న ట్రైలర్!

గ్రామీణ నేపథ్యంలో సాగే సందేశాత్మక చిత్రాలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడతారన్న విషయం తెలిసిందే. తాజాగా అదే కోవలో తెలంగాణ సంస్కృతి, సామాజిక అంశాల కలబోతగా వస్తున్న చిత్రం ‘దండోరా’. మురళీకాంత్ దర్శకత్వంలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో విడుదల చేస్తుండటం సినిమాపై మరింత అంచనాలను పెంచింది. విదేశాల్లో కూడా ఈ సినిమా భారీ ఎత్తున విడుదల కానుంది. సుమారు 200కు పైగా థియేటర్లలో ప్రదర్శితం కాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి, ఈ నెల 23నే అక్కడ ప్రీమియర్స్ పడనున్నాయి. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా వారం కూడా లేకపోవడంతో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. గ్రామాల్లో ఇంకా కులం అడ్డుగోడలు తొలగిపోలేదని ఈ ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. ప్రారంభంలోనే ఊరి బయట శవాన్ని మోసుకెళ్తున్న దృశ్యాలు, “మన చావు పుట్టుకలన్నీ ఈ ఊరి బయట రాసిండ్రా ఆ దేవుడు..” అనే డైలాగ్ ఈ సినిమాలో ఉన్న సామాజిక కోణాన్ని ఎత్తి చూపుతోంది. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మానికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందుమాధవి, రాధ్య, అదితి భావరాజు వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. మార్క్ కె. రాబిన్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. తెలంగాణ మట్టి వాసనతో కూడిన కథలను ఇష్టపడే వారికి ‘దండోరా’ ఒక మంచి అనుభూతిని ఇస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.





## డిసెంబర్ 25న థియేటర్లలోకి ‘ఈషా’.. వెన్నులో వణుకు పుట్టిస్తున్న కొత్త వార్నింగ్ వీడియో!

ఇటీవల ‘లిటిల్ హార్ట్స్’, ‘రాజు వెడ్స్ రాంబాయి’ వంటి వరుస కల్ట్ హిట్స్ అందించిన సక్సెస్‌ఫుల్ జోడీ బన్నీ వాస్, వంశీ నందిపాటి. వీరిద్దరూ కలిసి ఇప్పుడు ప్రేక్షకులకు ఒక క్రేజీ హారర్ అనుభూతిని పంచడానికి సిద్ధమయ్యారు. వీరి సరికొత్త హారర్ థ్రిల్లర్ ‘ఈషా’ డిసెంబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ చిత్రం గురించి మేకర్స్ తాజాగా ‘వార్నింగ్ వీడియో’ పేరిట ఒక ఆసక్తికరమైన వీడియోను విడుదల చేశారు. సాధారణంగా హారర్ సినిమాలకు ట్రైలర్లు రావడం సహజం, కానీ ఇలా ప్రత్యేకంగా హెచ్చరిక వీడియో రావడం హారర్ జానర్‌లోనే ఇదే తొలిసారి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఆత్మలు, దెయ్యాలు లేవని బలంగా నమ్మే కొందరు స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలోని మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎండగట్టాలని వారు భావిస్తారు. ఈ క్రమంలో వారికి పృథ్వీరాజ్ (బబ్లూ) నుంచి ఒక సవాలు ఎదురవుతుంది. “ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..?” అంటూ ఆయన విసిరే ఛాలెంజ్‌తో ఈ స్నేహితుల బృందం ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడుతుంది. మనుషుల్లాగే కొన్ని స్థలాలు కూడా పుట్టుకతోనే శాపగ్రస్తమై ఉంటాయి.. కాలక్రమేణా అవి ఆత్మలకు నిలయాలుగా మారుతాయి” అని దర్శకుడు శ్రీనివాస్ మన్నె ఇచ్చిన వార్నింగ్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది.

# అడిలైడ్‌లో తిప్పేసిన లియాన్.. ఇంగ్లండ్ బ్యాటర్లు అద్భుతం చేస్తారా!

యాషెస్ సిరీస్ సమం చేయాలనుకున్న ఇంగ్లండ్ ఇక ఆశలు వదులుకోవాల్సిందే. రెండు టెస్టుల్లో ఆస్ట్రేలియాకు కనీసం పోటీ ఇవ్వలేకపోయిన ఇంగ్లిష్ టీమ్.. అడిలైడ్‌లోనూ అదే తడబాటుతో ఓటమి అంచున నిలిచింది. ట్రావిస్ హెడ్(170) భారీ శతకంతో పుంజుకున్న ఆసీస్ నాలుగో రోజు కమిన్స్(3-24), నాథన్ లియాన్(3-64)ల విజృంభణతో గెలుపు దిశగా సాగుతోంది. వీరిద్దరి ధాటికి ఇంగ్లండ్ టాపార్డర్ కుప్పకూలగా.. జేమీ స్మిత్(2 నాటౌట్), విల్ జాక్స్(11 నాటౌట్) పోరాడుతున్నారు. ఆఖరి సెషన్‌లో వీరిద్దరూ పట్టుదలగా ఆడడంతో ఆట ముగిసే సరికి 6 వికెట్లు కోల్పోయి 207 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా గడ్డపై యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ మరో ఓటమికి చేరువలో ఉంది. ఇప్పటికే పెర్త్, బ్రిస్బేన్‌లో కంగుతిన్న పర్యాటక జట్టు చావోరేవో పోరులోనూ ఎదురీదుతోంది. అడిలైడ్ టెస్టు నాలుగో ఇన్నింగ్స్‌లో జాక్ క్రాలే(85) అర్ధ శతకంతో ఆశలు రేపినా.. కమిన్స్ (3-24), నాథన్ లియాన్(3-64) వికెట్ల వేటకు టాపార్డర్ కుప్పకూలింది. కమిన్స్ ఓవర్లో జో రూట్(39), లియన్ దెబ్బకు హ్యారీ బ్రూక్(30)లు తేలిపోయారు. స్వల్ప తేడాతో బ్రూక్‌ను, బెన్‌స్టోక్స్(5)ను బౌల్డ్ చేసిన లియాన్ ఇంగ్లండ్‌ను విజయావకాశాల్ని దెబ్బతీశాడు. అర్ధ శతకంతో పోరాడిన క్రాలేను ఔట్ చేసి ఇంగ్లండ్‌ను ఓటమి అంచున నిలిపాడు లియాన్. ఆఖరి సెషన్‌లో జేమీ స్మిత్(2 నాటౌట్), విల్ జాక్స్(11 నాటౌట్)లు వికెట్ కాపాడుకోవడంతో ఆట ముగిసే సరికి 6 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. యాషెస్ సిరీస్ సమం చేయాలంటే ఇంగ్లండ్ విజయానికి 228 రన్స్ అవసరం. కానీ, చివరి రోజు వీరిద్దరూ సెంచరీలు సాధిస్తే తప్ప గెలుపు అసాధ్యం. ఒకవేళ తొలి సెషన్‌లోనే ఔటయ్యారంటే.. టెయిలెండర్లను కమిన్స్, లియాన్ చుట్టేయడం పక్కా. తొలి ఇన్నింగ్స్‌లో జోఫ్రా ఆర్చర్(5-53) చెలరేగగా ఆసీస్‌ను 371కే కట్టడి చేసిన ఇంగ్లండ్ బ్యాటర్ల వైఫల్యంతో మ్యాచ్‌పై పట్టు సాధించలేకపోయింది.



## విజయ్ హజారే ట్రోఫీ వన్డే టోర్నీకి బెంగాల్ జట్టు.. చోటు దక్కించుకున్న ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ

విజయ్ హజారే ట్రోఫీ వన్డే టోర్నీ కోసం బెంగాల్ జట్టును ప్రకటించారు. చాలాకాలంగా జాతీయ జట్టుకు దూరమైన ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ బెంగాల్ జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు. గాయం నుంచి కోలుకుతున్న తర్వాత బెంగాల్ తరఫున దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. ప్రస్తుతం దేశవాళీ సీజన్‌లో అన్ని ఫార్మాట్లలో కలిపి 36 వికెట్లు పడగొట్టాడు. విజయ్ హజారే ట్రోఫీలో బెంగాల్ పేస్ బౌలింగ్ భారాన్ని మోయనున్నాడు. దేశవాళీ సీజన్ రంజీ ట్రోఫీతో ప్రారంభమైంది. ఇందులో షమీ నాలుగు మ్యాచ్‌లలో 18.60 సగటుతో 20 వికెట్లు తీశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టీ20 టోర్నమెంట్‌లోనూ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించాడు. ఏడు మ్యాచుల్లో 14.93 సగటుతో 16 వికెట్లు పడగొట్టాడు. బెంగాల్ జట్టులో భారత పేసర్లు ఆకాశ్ దీప్, ముఖేష్ కుమార్ సైతం చోటు దక్కించుకున్నారు. విజయ్ హజారే ట్రోఫీ కోసం బెంగాల్ జట్టు బాధ్యతలు అభిమన్యు ఈశ్వరన్‌కు అప్పగించారు. బెంగాల్ ఎలైట్ గ్రూప్-బీలో ఉంది. డిసెంబర్ 24న రాజ్‌కోట్‌లో విదర్భతో తొలి మ్యాచ్ ఆడనున్నది. ఇదే గ్రూప్‌లో అసోం, బరోడా, జమ్మూ కశ్మీర్, హైదరాబాద్, చండీగఢ్, ఉత్తరప్రదేశ్ జట్లు ఉన్నాయి.



**విజయ్ హజారే ట్రోఫీకి బెంగాల్ జట్టు**

అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), అనుస్తుప్ మజుందార్, అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), సుదీప్ ఘరామి, సుమంత్ గుప్తా, సుమిత్ నాగ్ (వికెట్ కీపర్), చంద్రహాస్ డాష్, షాబాజ్ అహ్మద్, కరణ్ లాల్, మహ్మద్ షమీ, ఆకాశ్ దీప్, ముఖేష్ కుమార్, సయన్ ఘోష్, రవి కుమార్, అమీర్ ఘనీ, విశాల్ భాటి, అంకిత్ మిశ్రా.

# స్పోర్ట్స్

## టీ20 ప్రపంచకప్ జట్టులో శుభ్‌మన్ గిల్‌కు దక్కని చోటు.. సెలక్షన్ కమిటీ చైర్మన్ అగార్కర్ రెస్పాన్స్ ఇదే..!



భారత జట్టు స్టార్ బ్యాట్స్‌మన్ శుభ్‌మన్ గిల్‌కు టీ20 ప్రపంచకప్ కప్‌లో చోటు కోల్పోయాడు. టెస్ట్, వన్డే జట్టు కెప్టెన్‌గా కొనసాగుతున్న గిల్‌కు ఐసీసీ ఈవెంట్‌లో చోటు దక్కకపోవడం అందరినీ షాక్‌కు గురి చేసింది. వాస్తవానికి ఇటీవల గిల్ టీ20ల్లో పేలమైన ఫామ్‌తో ఇబ్బందిపడుతున్నాడు. గాయం కారణంగా ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 మ్యాచ్‌కు సైతం దూరమైన విషయం తెలిసిందే. గిల్ స్థానంలో బ్యాట్స్‌మెన్-వికెట్ కీపర్ సంజూ శాంసన్ తుది జట్టులో చోటు దక్కించుకున్నాడు. శాంసన్ అభిషేక్ శర్మతో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించి.. జట్టుకు శుభారంభం అందించాడు. ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. టీమిండియా భారీ స్కోర్ సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. ఓపెనర్‌గా తనకు తిరుగులేదని మరోసారి నిరూపించుకున్నాడు. దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌కు వరకు టీ20 జట్టులో శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా కొనసాగగా.. గిల్ స్థానంలో వైస్ కెప్టెన్సీ బాధ్యతలను అక్షర్ పటేల్‌కు బీసీసీఐ అప్పగించింది. అదే సమయంలో జాతీయ జట్టుకు దూరమైన వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ ఇషాన్ కిషన్‌తో పాటు రింకు సింగ్ జట్టులోకి తిరిగి వచ్చారు. ఇషాన్ చివరిసారిగా నవంబర్ 28, 2023న ఆస్ట్రేలియాపై భారత్ తరఫున ఆడాడు. అదే అతని చివరి అంతర్జాతీయ మ్యాచ్ కూడా. మరోవైపు, రింకు ఆసియా కప్‌లో భాగంగా ఉన్నాడు, కానీ ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లలో చోటు దక్కని విషయం తెలిసిందే. అయితే, ప్రపంచకప్‌కు గిల్‌ను ఎంపిక చేయకపోవడంతో సెలక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్ స్పందించారు. జట్టు కూర్పులో భాగంగా గిల్‌ను తప్పించాల్సి వచ్చిందన్నారు. టీమ్ మేనేజ్‌మెంట్ టాప్ ఆర్డర్‌లో వికెట్ కీపర్‌ను ఆడించాలని భావించిందని, అందుకే శుభ్‌మన్ గిల్‌ను తప్పించి సంజూ శాంసన్‌కు అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. శాంసన్‌కు బ్యాకప్‌గా మరో వికెట్ కీపర్ కం బ్యాట్స్‌మెన్ ఇషాన్ కిషన్‌ను జట్టులో చేర్చినట్లు పేర్కొన్నారు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.